# విచ్చలవిడితనం

## నడుస్తున్న కారు టాప్‌పై ప్రేమ జంట ముద్దు విన్యాసాలు

నగరంలో నడిరోడ్లపై విచ్చలవిడితనం ఎక్కువవుతోంది. పలు ప్రాంతాల్లో వాహనాలపై కొందరు ఆకతాయిలు హల్‌చల్ సృష్టిస్తున్నారు. తాజాగా అర్థరాత్రి నడిరోడ్డుపై ఓ యువ జంట వికృత చేష్టలు చేస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.



హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త : శంషాబాద్ నుంచి మెహదీపట్నం వైపు వెళ్లే పీవీ ఎక్స్‌ప్రెస్ వంతెనపై కారుపైనే కూర్చొని ముద్దులు పెట్టుకున్నారు. రోడ్లపై తిరుగుతున్నామనే విషయాన్ని కూడా మరచిపోయి కౌగిలించుకొని విన్యాసాలు చేస్తూ ప్రమాదకర రీతిలో ప్రయాణించారు. ఈ ముద్దుల వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంది. దీనిని చూసిన నెజిటన్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుకోని ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యతని ప్రశ్నిస్తున్నారు. ఇటీవలే యువతులతో కలిసి ప్రమాదకర రీతిలో స్టంట్స్ చేస్తూ కొందరు యువకులు రాజధాని రహదారులపై బెంబేలెత్తించిన విషయం తెలిసిందే.

## వ్యవసాయ అధికారులపై సస్పెన్షన్ వేటు దారుణం

**తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం**



సమావేశంలో మాట్లాడుతున్న బి.కృపాకర్‌రెడ్డి

సైఫాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త: మండల వ్యవసాయ అధికారులు సీజన్‌కు ముందే ఎరువుల ప్రణాళికను జిల్లా అధికారులకు సమర్పించినప్పటికి సరఫరా జాప్యానికి బాధ్యులను చేసి వారు ప్రభుత్వానికి ఏలాంటి వివరణ ఇచ్చే అవకాశం ఇవ్వకుండా సెస్పెన్షన్ చేయడం, ఇతర జిల్లాలకు బదిలీ చేయడం దారుణమని తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం ఛైర్మన్ బి.కృపాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.కృపాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నారాయణగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో సస్పెండ్‌యిన అధికారులపై తక్షణమే సస్పెన్షన్‌ను ఎత్తివేసి, ఆదే జిల్లాలలో పోస్టింగ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు నిజాయితీ, నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న మండల వ్యవసాయ అధికారులకు కార్యాలయాల నిర్వహణ కోసం వాహన సౌకర్యం, కంప్యూటర్ ప్రింటర్స్, ఇంటర్‌నేట్, అటెండర్, నిర్వహణ ఖర్చులు మంజూరు చేయాలని కోరారు. ఆదే విధంగా అన్ని శాఖల మాదిరిగానే వ్యవసాయ శాఖలో కూడా మండలాలు, జిల్లాలకు పోస్టులు మంజూరు చేసి ప్రమోషన్‌లు, బదిలీలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా స్థాయి అధికారులు రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శికి సరైన వివరాలు సమర్పించకుండా కొందరు అధికారులపై మాత్రమే ఉద్దేశ పూర్వకంగా నివేదించినందుకు బాధ్యులపై చర్యలు లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించినా క్షేత్రస్థాయి సిబ్బందిపై చర్యలు చేపట్టడం బాధకరమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన పథకాలు రైతు బంధు, రైతు బీమా, వరి దాన్యం కొనుగోలు, రైతు రుణమాఫి, పిఎం కిసాన్ వంటి కార్యక్రమాలలో ఏలాంటి అవినీతికి తావులేకుండా పూర్తి నిబద్ధతతో రైతులకు సేవలు అందిస్తున్న వ్యవసాయశాఖకు కొత్తగా ఏర్పడిన 23 జిల్లాలు, 114 మండలాలకు కొత్త పోస్టులకు సిఎం ఆదేశాలు ఆదేశాలు ఉన్నప్పటికి సరైన ప్రాతిపాదనలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు విజయలక్ష్మి, విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉత్పత్తుల్లో కోటి రూపాయలు ఆదాయం రావడం అభినందనీయం




పికెట్ గార్డెన్‌లో దివ్య కళామేళా ముగింపు వేడుకల్లో పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు సోమ శంకర్ తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 15 ప్రభాతవార్త: వికలాంగుల సాధికారత, సామాజిక న్యాయం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు సోమశంకర్ తెలిపారు. ప్రపంచ సెరెబ్రల్ పాల్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ కంటోన్మెంట్ పికెట్ జెబిఎస్ సమీపంలోని గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన దివ్య కళామేళా 2023 ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఇంటర్నేషనల్ వైట్ కెన్‌డే బతుకమ్మ ఫెస్టివెల్ మననే సాథహుయా దివ్య 2023 వేడుకలు ఘనంగా ముగిశాయి. సికింద్రాబాద్ దివ్యాంగుల పరిశ్రమల ద్వారా నెలకోల్పిన దివ్య కళామేళాలో వివిధ వస్తువుల విక్రయాల్లో కోటి రూపాయలు ఆదాయం రావడం అభినందనీయమన్నారు. ఈ దివ్యాంగులు, వికలాంగుల్లో దాగి ఉన్న వ్యవస్థాపకత, నైపుణ్యాన్ని పెంపొందించడం ద్వారా వారి ఉత్పత్తులు ఎంతో అబివృద్ధి చెందుతున్నాయన్నారు. 20 రాష్ట్రాల నుంచి 100 మందికి పైగా దివ్యాంగులు స్టాల్స్‌ను ఏర్పాటు చేసి ఆదాయం రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం అనీల్ కుమార్, ఏడిఎఫ్, డిసి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్లకు ప్రాధాన్యం లేదు : రాగిడి లక్ష్మారెడ్డి



ఉప్పల్, అక్టోబరు 15 ప్రభాతవార్త : పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లు అమ్ముకున్నాడని, సర్వేలో వచ్చిన వారికి కాకుండా డబ్బులు ఇచ్చిన వారికే టిక్కెట్లు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం హబ్సిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు పార్టీ నేతలతో కలిసి ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లు అమ్ముకున్నారని ఆరోపించారు. తనను కూడా డబ్బులు కూడా డిమాండ్ చేయడంతో తాను ఇవ్వలేదని, పార్టీలో సీనియర్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు.



# హైదరాబాద్ వార్త

# కాంగ్రెస్ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్ వచ్చేసింది

**మాట నెగ్గించుకున్న మైనంపల్లి ❒ రెండవ లిస్టు రెండు రోజుల్లోనే**



అంజన్‌కుమార్ యాదవ్
ముషీరాబాద్



ఆదం సంతోష్‌కుమార్
సికింద్రాబాద్



మైనంపల్లి
మల్కాజ్‌గిరి



పరమేశ్వర్‌రెడ్డి
ఉప్పల్



బోయ నరేష్
చాంద్రాయణగుట్ట



యాకుత్‌పురా
కె.రవి రాజ్



బహదూర్‌పురా
రాజేష్ కుమార్



ఫిరోజ్‌ఖాన్
నాంపల్లి



కోట నీలిమా
సనత్‌నగర్



కొలను హన్మంత్‌రెడ్డి
కుత్బుల్లాపూర్

హైదరాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త : దాదాపు నెల రోజుల కసరత్తు తర్వాత కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారయ్యారు. ఫస్ట్ లిస్టును ఏఐసీసీ ప్రకటించింది. వివాదం లేని స్థానాలను తొలుత ప్రకటించింది. రెండు మూడు రోజుల్లో మిగిలిన స్థానాల అభ్యర్థులను సైతం ఖరారు చేయనున్నది. రాష్ట్రంలో 119 అసెంబ్లీ స్థానాలు ఉండగా తొలి జాబితాలో 55 మందికి స్థానం కల్పించారు. ఫస్ట్ లిస్టులో ఉన్న 55 మందిలో ఎం.అంజన్‌కుమార్ యాదవ్, తోటకూర వజ్రేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు. బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనంపల్లి హనుమంతరావుతో పాటు ఆయన కుమారుడికి కూడా టికెట్ ఖాయమైంది. మైనంపల్లి హనుమంతరావు మల్కాజిగిరి, ఆయన కుమారుడు రోహిత్ మెదక్ నుంచి పోటీ చేస్తున్నారు. సునీల్ కనుగోలు టీమ్ ఫీల్డ్ స్టడీ చేసి రూపొందించిన నివేదిక ఆధారంగా విజయావకాశాలు ఉన్న అభ్యర్థులనే ఏఐసిసి ఖరారు చేసింది. పార్టీలో సీనియారిటీ ఉన్న నేతలైనా గెలిచే చాన్స్ లేక పోవడంతో పక్కన పెట్టింది. స్క్రీనింగ్ కమిటీ నాలుగు సార్లు సుదీర్ఘంగా అన్ని నియోజక వర్గాల్లోని తాజా పరిస్థితులను, సమాజిక సమీకరణాలను పరి గణనలోకి తీసుకుని లిస్టును ఫైనల్ చేసింది. ఢిల్లీ చుట్టూ ఎన్నిసార్లు చక్కర్లు కొట్టినా పైరవీలకు తావులేని రీతిలో పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ క్యాండిడేట్లను సెలెక్టు చేసింది.

**మేడ్చల్ జిల్లాలో...**
- మల్కాజిగిరి - మైనంపల్లి హనుమంతరావు
- మేడ్చల్ - తోటకూర వజ్రేష్‌యాదవ్ (తోటకూర జంగయ్య యాదవ్)
- కుత్బుల్లాపూర్ - కొలను హనుమంతరెడ్డి
- ఉప్పల్ - ఎం.పరమేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్ జిల్లాలో..**
- ముషీరాబాద్ - అంజన్‌కుమార్‌యాదవ్
- మలక్‌పేట్ - షేక్ అక్బర్
- సనత్‌నగర్ - డాక్టర్ కోట నీలిమ
- నాంపల్లి - మహ్మద్ ఫిరోజ్‌ఖాన్
- కార్వాన్ - ఒస్మాన్ బిన్ మహమ్మద్ అలీ హాజ్రీ
- గోషామహల్ - మొగిలి సునీత
- చంద్రాయణగుట్ట - బోయ నగేష్(నరేష్)
- యాకుత్‌పురా - కె.రవిరాజు
- బహదూర్‌పురా - పులిపాటి రాజేష్‌కుమార్
- సికింద్రాబాద్ - అదమ్ సంతోష్‌కుమార్

**అసంతృప్తుల సెగ..** కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తుల సెగ మొదలైంది. కాంగ్రెస్ పార్టీ తొలి జాబితా ప్రకంపనలు సృష్టిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పార్టీ ఆదివారం అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. సనత్‌నగర్ అసెంబ్లీ స్థానం నుంచి మర్రి ఆదిత్యరెడ్డి కాంగ్రెస్ టికెట్ ఆశించారు. తన తండ్రి మర్రి శశిధర్‌రెడ్డి కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరినప్పటికీ ఆదిత్యరెడ్డి మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. అయితే మర్రి ఆదిత్యరెడ్డికి బదులుగా డాక్టర్ కోట నీలిమకు కాంగ్రెస్ పార్టీ కేటాయించింది. మేడ్చల్ టికెట్‌ను తోటకూర జంగయ్య యాదవ్‌కు కేటాయించడంతో ఆ టికెట్ ఆశించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా జడ్పీ ఫ్లోర్‌లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి పార్టీకి రాజీనామా చేసేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. అలాగే ఉప్పల్ నియోజకవర్గంలో టికెట్ ఆశించిన ఇద్దరు కీలక నేతలు పార్టీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఉప్పల్ టికెట్‌ను ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డికి కేటాయించడంతో బి బ్లాక్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి రాజీ నామా చేయబోతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏఎస్‌రావునగర్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్‌రెడ్డి పార్టీకి రాజీనామా చేయనున్నారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై విమర్శలు, ఆరోపణలు చేశారు. మరో నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి సైతం పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. పార్టీలో సీనియర్లకు న్యాయం జరగలేదంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టికెట్ రాని ఆశావహులు తమ అసంతృప్తిని వెళ్లగక్కుతున్నారు. టికెట్ ఆశించి భంగపడినవారు కొందరు కంటతడి పెట్టారు.

# నిరుద్యోగుల నిర్వేదం.. బాధతో వెళ్తున్నాం!

> మూడేళ్లుగా గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్నా కూడా ఆశించినమేరకు ప్రోత్సాహం, స్పందన లేకపోవడంతో నిరుత్సాహంతో ఉన్నామని, పరీక్షలు సక్రమంగా జరుగుతున్నాయన్న నమ్మకం కుదిరితే నగరానికి వచ్చి సన్నద్ధమై పరీక్ష రాస్తా లేకుంటే తమ ఊర్లో రెండెకరాల భూమిలో వ్యవసాయం చేసుకుంటానని చెబుతున్నారు. రెండవసారి నిర్వహించిన పరీక్షల్లోనూ స్కోరు చేశారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో కనిపించిన అందరినీ ఏమవుతుందని అడుగుతున్నారని ఉద్యోగులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో కడుపునిండా భోజనం చేయకపోవడం, తగినన్ని నీళ్ళు తాగకపోవడంతో డీహైడ్రేషన్ కారణంగా మెడ నరాల్లో బ్లాక్‌లు ఏర్పడ్డాయని నిరుద్యోగులు వాపోయారు.

**పరీక్షలు సక్రమంగా జరిగితే నగరానికి వస్తాం**
**లేకపోతే తమ గ్రామంలో పొలం పనులు చూసుకుంటాం**
**పోటీ పరీక్షలు వాయిదాతో**
**సొంతూర్లకు పయనమవుతున్న నిరుద్యోగులు**

హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే వివిధ రకాల పోటీ పరీక్షలను వాయిదా వేయడంతో పరీక్షలకు సిద్ధమవుతున్న వారంతా తమ స్వస్థలాలకు పయనమవుతున్నారు. ఇప్పటికే ఉద్యోగ పరీక్షల వాయిదాతో చాలామంది ఇంటిదారి పట్టడంతో వసతి గృహాలన్నీ ఒక్కొక్కటి ఖాళీ అవుతున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలకు నిర్దేశించిన పరీక్షలకు ఎంతో కష్టపడి సిద్ధమవుతున్న నిరుద్యోగులు, ఉద్యోగార్థులు ఎంతో కష్టపడి పరీక్షలకు ప్రిపేరవుతున్నారు. కాని పరీక్షలు వాయిదా పడడంతో చాలా మంది సొంతూళ్ళకు వెళ్లిపోతున్నారు. శాసనసభ ఎన్నికల దృష్ట్యా గ్రూప్-2, టిఆర్‌టి పరీక్షలను నియామక సంస్థలు వాయిదావేశాయి. ప్రశ్నపత్రాల లీకేజీతో గతంఒకసారి టిఎస్‌పిఎస్‌సి పరీక్షలు రద్దు కాగా, రీషెడ్యూల్ చేసినప్పటికీ తాజా ఎన్నికల పరిణామాలతో వాయిదాపడ్డాయి. తిరిగి నిర్వహణకు మరో రెండు నెలలకుపైగా సమయం ఉండడం, నగరంలో వసతి ఖర్చులు భరించలేక ఇళ్ళకు తిరిగి వెడుతున్నారు. వసతిగృహాలు, స్టడీ సెంటర్లు ఖాళీ అవుతున్నాయి. ఎన్నికలు ముగిసిన తరువాత తిరిగి వస్తామని కొందరు తెలపగా, పరీక్షల నిర్వహణలో లోపాలు తదితర అంవాలతో నమ్మకం కోల్పోయామని, ఇక సమయం ఉపాధి, వ్యవసాయం చేసుకుంటామని మరికొందరు అంటున్నారు. పోటీపరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు నెలకు రూ.12వేలు ఖర్చు అవుతుండగా, ఒక్కో వసతి గృహంలో నెలకు రూ.6,500 నుంచి రూ.7,500 వరకు వసూలు చేస్తున్నారు. స్టడీహాల్ కోసం నెలకు రూ.2వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఇతరత్రా ఖర్చులు కలిపి నెలకు రూ.3-4వేలకు పైగా ఉంటున్నాయి. కొందరు డిగ్రీ పూర్తి చేసి మరికొందరు ఉద్యోగాలకు రాజీనామా చేసి సిద్ధమవుతున్నారు. కాని పరీక్షలు వాయిదా పడిన తర్వాత కూడా వసతి కేంద్రాల్లోనే ఉంటే ఆర్థిక ఇబ్బందులు పెరుగుతాయన్న ఉద్దేశంతో నిరుద్యోగులంతా సొంతూళ్ళకు పయనమవుతున్నారు. కాగా మరికొంత మంది అభ్యర్థులు స్నేహితులతో కలిసి అద్దె గదుల్లో ఉంటున్నారు. ఆర్థిక సమస్యలతో తినీతినక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో రూ.5 భోజనంతో సర్దుకుంటున్నారు. కొందరు అనారోగ్యాల బారినపడుతున్నారు. పోటీపరీక్షలకు సన్నద్ధమవుతున్న నా స్నేహితులు ఆరుగురు అనారోగ్యంగా ఉందంటూ పరీక్షలు చేయించుకోగా వీరిలో ముగ్గురికి గ్యాస్ట్రిక్ సమస్యలు, ఇద్దరికి బీపీ సమస్యలు బయటపడ్డ వారి వయస్సు 27 నుంచి 30 ఏళ్ళలోపు ఉంటుంది. గ్రూప్-1 పరీక్ష రెండోసారి జరిగినప్పటికీ హైకోర్టు రద్దుచేయాలని నిర్దేశించింది. టిఎస్‌పిఎస్‌సి సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్లింది. ఈ పరీక్షలో అర్హత సాధిస్తామన్న అభ్యర్థుల్లో మానసిక ఆందోళన పెరిగింది. 'మాస్నేహితుడు ఆరేళ్ళు'గా గ్రూప్-1కు సిద్ధమవుతుండగా తొలిసారి పరీక్షలో అర్హత సాధించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన ఒకరు 2015ల డిగ్రీ పూర్తి కాగానే ప్రైవేట్ సంస్థలో ఉద్యోగంలో చేరి నెలకు రూ.45వేల వేతనం లభిస్తుండగా, 2022లో ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పడంతో ఉద్యోగానికి రాజీనామాచేసి హైదరాబాద్‌లో కోచింగ్‌కు వచ్చానని ప్రస్తుతం పరిస్థితుల్లో పోటీ పరీక్షలకు దూరంగా ఉండాలని నిరుద్యోగ విద్యార్థి వాపోతున్నారు.

## గిరీష్‌కుమార్ సంఘీ పట్టుదల, సంకల్పంతోనే..

# మహారాజ శ్రీ అగ్రసేన్ జీ విగ్రహం ఏర్పాటు

**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**

**జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, యూపీ మంత్రి నందగోపాల్, ఆల్ ఇండియా వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ**




సమావేశంలో మాట్లాడుతున్న దానం నాగేందర్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, గిరీష్‌కుమార్ సంఘీ, ఉప్పల్ శ్రీనివాస్‌గుప్తా తదితరులు

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : ఉన్నత సమాజ హితం, మానవ పరివర్తన కోసం మహారాజ శ్రీ అగ్రసేన్ చేసిన బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకత్వమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. 5147 సంవత్సరాలుగా అగ్రసేన్ అగర్వాల్ జయంతోత్సవాలను నిర్వహించడం అద్భుతమన్నారు. ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్, అగర్వాల్ సమాజ్ సంయుక్తంగా బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లోని మహారాజ అగ్రసేన్ చౌక్‌లో నిర్వహించిన "మహారాజ శ్రీ అగ్రసేన్" 5147వ జయంతి వేడుకల్లో అఖిల భారత ప్రధాన కార్యదర్శి గోపాల్ మోర్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన కార్యక్రమంలో దానం నాగేందర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. తాను ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే గిరీష్ కుమార్ సంఘీ పట్టుదల, సంకల్పంతో మహారాజ శ్రీ అగ్రసేన్ విగ్రహం ఏర్పాటు జరిగిందని, ఈ ప్రాంతాన్ని మహారాజ అగ్రసేన్ చౌక్‌గా నామకరణం చేయటం తనకెంతో గర్వంగా ఉందన్నారు. అగ్రసేన్ జీ జయంతి రోజునే ఎమ్మెల్యేగా బీ ఫామ్ తీసుకోనుండటం తన అదృష్టమని సభికుల హర్షధ్వానాల మధ్య దానం ప్రకటించారు. అగ్రసేన్ జీ కోరుకున్న కుల, మత రహిత సమాజం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. గత 15 సంవత్సరాలుగా ఆల్ ఇండియా వైశ్ ఫెడరేషన్ చైర్మన్ గిరీష్ కుమార్ సంఘీ ఆధ్వర్యంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ సిటీ నగరం నడిబొడ్డున తన నియోజకవర్గమైన బంజారాహిల్స్‌లో ప్రతి ఏడాది అగ్రసేన్ జయంతోత్సవాలు జరగటం తనకెంతో గర్వంగా ఉందన్నారు. అనంతరం ఆల్ ఇండియా వైశ్ ఫెడరేషన్ చైర్మన్ గిరీష్ కుమార్ సంఘీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను జ్ఞాపికను అందజేసి, శాలువాతో సత్కరించారు.

**అట్టహాసంగా మహారాజ శ్రీ అగ్రసేన్ 5147వ జయంతి ఉత్సవాలు**

ఆల్ ఇండియా వైశ్ ఫెడరేషన్, అగర్వాల్ సమాజ్, తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 మహారాజ అగ్రసేన్ చౌక్‌లో నిర్వహించిన మహారాజ శ్రీ అగ్రసేన్ 5147వ జయంతి వేడుకలను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఆల్ ఇండియా వైశ్ ఫెడరేషన్ చైర్మన్ గిరీష్ కుమార్ సంఘీ, ఉత్తర ప్రదేశ్ పరిశ్రమల శాఖమంత్రి నందగోపాల్ (నంది) తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ కన్వీనర్ ప్రమోద్ అగర్వాల్ సరైవాల, ప్రధాన కార్యదర్శి గోపాల్ మోర్, సీనియర్ ఉపాధ్యక్షులు బద్రి విశాల్ బన్సాల్, కార్యదర్శి సురేష్ అగర్వాల్, తెలంగాణ టూరిజం శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్, హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల రైల్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అమరదవాది లక్ష్మీనారాయణ, ఉప్పల శారద తదితరులు పాల్గొనగా, మనీష్ కుమార్ అగర్వాల్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## ముగ్ధమనోహరంగా భరతనాట్య అరంగేట్రం



రవీంద్రభారతి, అక్టోబరు 15 ప్రభాతవార్త : తిల్లానా ఆర్ట్స్ ఆధ్వర్యంలో ప్రఖ్యాత నాట్యగురువు మాధవి మారెళ్లపూడి శిష్యురాలు కృష్ణహర్షిత భరతనాట్య ఆరంగేట్రం ఆదివారం రాత్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ముగ్ధమనోహరం ఆహుతులను మెప్పించి మంత్రముగ్ధులను చేసింది. హర్షిత తన భరతనాట్య ఆరంగేట్రంను ముందుగా శివధ్యానం అంశంతో ప్రారంభించి జతిస్వరం, పదవర్ణం, శంకర శ్రీగిరి, భజన, కళింగనర్తన తిల్లానా అంశాలను అద్భుత హావభావాలను లయ శృతిబద్ధంగా ప్రదర్శించగా గురువు మాధవి నట్టువాంగం, కె.చందర్ రావు గాత్రం, ఎం.చంద్రకాంత్ మృదంగం, కె.సాయికుమార్ వయోలిన్, కె.ఉమావెంకటర్లు వేణువులతో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు.



నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటి పాయల్ రాజ్‌పుత్

## బాలాత్రిపురా సుందరిగా ఉజ్జయినీ మహాకాళీ



బేగంపేట అక్టోబరు 15,ప్రభాతవార్త : సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో ఆదివారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వివిధ రకాలైన పూల మాలలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు. అమ్మ వారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసారు. ప్రతి రోజు ఉదయం గం 6ల నుంచి మధ్యాహ్నం గం 12.30నిల వరకు, సాయంత్రం 4గంటల నుంచి రాత్రి గం 10ల వరకు అమ్మ వారి అలంకారాన్ని భక్తులు దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేసారు. ఆదివారం ఉదయం విఘ్నేశ్వర పూజ, అభిషేకం, నవరాత్రి పూజలు నిర్వహించారు. సాయంత్రం బాలా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. **వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు..** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 15 ఆదివారం రోజు బాలా త్రిపుర సుందరీ దేవి, 16న గాయత్రీదేవి, 17న రాజరాజేశ్వరీదేవి. 18న అన్నపూర్ణాదేవి, 19న గజలక్ష్మీదేవి, 20న సరస్వతిదేవి, 21న మహిషాసుర మర్ధిని, 22న దుర్గాదేవి. 23న మహాకాళీదేవి. 20వ తేదీ సరస్వతీ దేవి అలంకారం సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ ఈఓ గుత్తా మనోహర్‌రెడ్డి తెలియజేసారు.

## అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించాలి



దుబాయ్‌లో జరుగనున్న అంతర్జాతీయ స్థాయి అండర్-15.క్రికెట్ టోర్నమెంట్‌కు వెళ్తున్న శాన్వికి శుభాకాంక్షలు తెలిపిన జాయ్‌లాండ్ స్కూల్ అధ్యాపకులు

నార్సింగి, అక్టోబర్ 15 ప్రభాతవార్త : అంతర్జాతీయ స్థాయి క్రికెట్‌లో రాణించి, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని గురువులు తమ విద్యార్థినిని ఆశీర్వదించి పంపించారు. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడలో ఉన్న జాయ్‌లాండ్ పాఠశాలలో చదువుతున్న శాన్వి దుబాయ్‌లో ఈ నెల 16.వ,తేదీన ప్రారంభమయ్యే అంతర్జాతీయ స్థాయి అండర్-15 క్రికెట్ టోర్నమెంట్‌కు సెలక్ట్ అయ్యింది. దీంతో ఆమెను శానివారం పాఠశాల ఆవరనలో ప్రిన్సిపాల్ అనితతో పాటు ఉపాధ్యాయులంతా కలిసి ఆశీర్వదించారు. పట్టుదలతో ఆడి క్రికెట్‌లో రాణించాలని, పాఠశాలకు, బండ్లగూడ కార్పోరేషన్‌కు మంచి గుర్తింపు తీసుకురావాలని దుబాయ్‌కు పంపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతున్న శాన్వి అంతర్జాతీయ స్థాయి క్రికెట్ టోర్నికి ఎంపికవడం ఆనందంగా ఉందన్నారు. చదువుతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆదరణ ఉన్న క్రికెట్‌లో కూడా శాన్వి రాణిస్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో శ్రీలంకలో జరిగిన టోర్నమెంట్‌లో అధ్భుతంగా రాణించిందని, ఈ సారి దుబాయ్‌లో సైతం రాణిస్తుందన్న నమ్మకం మాలో ఉందన్నారు. దుబాయి టోర్నీలో శాన్వి రాణించి, కప్‌తో రావాలని ఆ దేవుడిని కోరుకుంటున్నామని ప్రిన్సిపాల్ అనిత, అధ్యాపకులు అందరూ పేర్కొన్నారు.

## వాహనాల తనిఖీల్లో రూ. 9,55,000 స్వాధీనం

నాచారం, అక్టోబర్ 15 ప్రభాతవార్త: ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా నగరంలో పోలీసు అధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు. నాచారం పోలీసులు వాహనాల తనిఖీలను తీవ్రతరం చేశారు. అందులో భాగంగా నాచారం స్నేహపురి కాలనీలో ఆదివారం వాహనాలను తనిఖీలు చేస్తుండగా అంబర్‌పేట్ బాపునరగ్‌కు చెందిన జి.బాలకృష్ణ ఆదివారం తన బైకులో రూ. 9,55,000 కనిపించిది. అతని వద్ద నగదుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నగదును స్వాదీనం చేసుకున్నట్లు ఇన్స్‌పెక్టర్ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆరోగ్య భారత్‌ను సాధించడమే లక్ష్యం: ప్రకాష్‌రావ్



హీరాలాల్‌కు గ్రాండ్ మాస్టర్‌గా నియామకపత్రాన్ని అందజేస్తున్న చేస్తున్న ప్రకాష్‌రావ్

సైఫాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త: భారతీయ ప్రాచీన జీవ విద్యలు పరిరక్షించడంతోపాటు గత నాలుగున్నర దశాబ్దాలుగా అనేక ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్న లక్షలాది మందికి తన వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించడం జరిగిందని ప్రాచీన కళలను బోధిస్తున్న నిష్కిన్, మాంక్స్, కుంపు యూనివర్స్ సంస్థ వ్యవస్థాపకులు, విశ్వ గురువులు డాక్టర్ గల్లా ప్రకాష్‌రావ్ చెప్పారు. ఆరోగ్య భారత్‌యే తన లక్ష్యమన్నారు. ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకాష్‌రావు ప్రియ శిష్యుడు హీరాలాల్ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని యూనివర్స్ సంస్థకు కీలకమైన అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ పదవి నియామక పత్రాన్ని అందించి మాట్లాడారు. హీరాలాల్ గత మూడు దశాబ్దాలుగా తమ సంస్థలో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఆరోగ్య సంరక్షణకోసం ఎన్నో కీలకమైన ఆనారోగ్య సమ్యలను పరిష్కరించారని ప్రకాష్‌రావు వివరించారు. హీరాలాల్‌పై తనకు సంపూర్ణమైన నమ్మకం ఉందని ప్రజలకు సేవలు అందిస్తారని అశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ జాతీయ సంస్థ అధ్యక్షుడు డా.సి.హెచ్.భద్ర, ప్రధాన కార్యదర్శి ఎ.రాజేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ప్రశాంత్, వివిధ సంస్థల ప్రతినిధులు డి.శ్రీనివాసరావు, గుడిపల్లి రవి, జిలుకర శ్రీనివాస్, మునిషాహీరాలాల్, రబ్యాబాను తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల మద్దతుతో కార్వాన్‌లో మజ్లిస్ జెండా ఎగురవేస్తాం

**ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

మెహిదీపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త : అన్ని వర్గాల మద్దతుతో కార్వాన్ సెగ్మెంట్‌లో మజ్లిస్ జెండాను ఎగురవేస్తామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ ధీమా వ్యక్తం చేశారు. కార్వాన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని, అభివృద్ధే మజ్లిస్ పార్టీని గెలిపిస్తుందన్నారు. బీసీ కులాల ఐఖ్యవేధిక ఆధ్వర్యంలో ఆదివారం గుడిమల్కాపూర్ డివిజన్ మోహినీ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్‌కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కౌసర్ మోహియుద్దీన్ పాల్గొని మాట్లాడారు..కార్వాన్‌లో అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని, వారందరికి అన్ని విధాలుగా పనులు చేశానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో ఎప్పుడే వెనకడుగూ వేయలేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందేలా చేయడం జరిగిందన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలున్నా వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. కార్యాక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్, నానల్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, లంగర్‌హౌస్ డివిజన్ కార్పొరేటర్ ప్రతినిధి వజీ ఉజ్జమా సిద్దికీ, బిఆర్ఎస్ పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు, సగర సంఘం అధ్యక్షులు కోడూరు శ్రీదర్‌సాగర్, ముత్యాల భాస్కర్, కార్వాన్ గౌడ సంఘం నాయకులు గోద వెంకటేష్‌గౌడ్, పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం : ఆదం సంతోష్



విలేకర్ల సమావేశంలో సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్

అడ్డగుట్ట, అక్టోబర్ 15 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయడం ఖాయమని, అదే విధంగా దేశంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆందం సంతోష్ కుమార్ తెలిపారు. ఆదివారం తుకారాంగేట్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో 35 సంవత్సరాల పాటు పనిచేయడంతో ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు టికెట్ కేటాయించడంతో కళ నెరవేరిందన్నారు. తన సతీమణి 2002లో మెట్టుగూడ డివిజన్ కారో ్రేటర్‌గా, 2008లో బౌద్ద నగర్ డివిజన్ కార్పొరేటర్‌గా తన సోదరుడు అదం విజయ్ కుమార్, సీతాఫల్ మండి డివిజన్‌గా పనిచేసి సికింద్రాబాద్ ప్రజలకు అనేక సేవలు అందించారన్నారు. అదే విధంగా దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్‌లో తాను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసి రైల్వే ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక సేవలు అందించానన్నారు. తన సేవలను గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం సికింద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ కెటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి, ఎన్.ఎస్.యు.ఐ.రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్, మహిళా సంఘాల ప్రతినిధులు కొమురమ్మ, చంద్రకళ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**సంతోష్‌కు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నేతలు..** సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఆదం సంతోష్‌కు టికెట్ కెటాయించడంతో ఆదివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,రైల్వే ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆదం సంతోష్‌కు అభినందనలు తెలియజేశారు.

## షేక్‌పేట్‌లో గడప గడపకు బిజెపి



గడప గడపుకు కార్యక్రమంలో పాల్గొన్న కీర్తిరెడ్డి జూటూరు

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్‌లో ఆదివారం బిజెపి నాయకులతో కలిసి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కీర్తిరెడ్డి జూటూరు గడప గడపకు తిరుగతూ బిజెపి ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. బిఆర్ఎస ప్రభుత ్వం అభివృద్ధి పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ఎంతోమంది నిరుద్యోగ యువత నోటిఫికేషన్‌ల కొరకై వేచి చూసి, నిరాశ నిస్పృహలకు గురై ఆత్మహత్యలు చేసుకున్నారని కీర్తిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని, డబుల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని, బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్రంలో బలప రుచుటకు అందరి సహకారం కావాలని ఓటర్లను అభ్య ర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ నాయకులు శివకుమార్, వినాయక్ రాజ్, అరుణ్ కుమార్, శంకర్, రాకేష్, సుమలత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారికి ఎమ్మెల్యే ముఠాగోపాల్ పూజలు

చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త: ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో జరుగుతున్న శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గామాతా అమ్మవారికి విశేషంగా పూజా కార్యక్రమాలను ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చుకుర్తిప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై ప్రత్యేక పూ జలు నిర్వహించారు.

## ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబురాలు



బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న విద్యార్థినులు

చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. కళాశాల ప్రాంగణలో వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ విద్యార్థినులు, అధ్యాపకులు ఆటపాటలతో సందడి చేశారు. విద్యాసంస్థల కార్యదర్శి, మాజీ మంత్రి జి.వినోద్‌ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మన సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ నేపథ్యగాయకుడు, నటుడు మైనంపాటి రామచంద్రం విద్యార్థులతో కలిసి ఆడి పాడి అందరినీ ఉత్సా హ పరిచారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కోఆర్డినేటర్ అధ్యాపకులను సమన్వయం చేస్తూ బతుకమ్మ పాటలకు అనుగుణంగా విద్యార్థులు నృత్యాలు చేస్తూ అందరిని అలరించారు. విద్యార్థినులు పెద్దసంఖ్యలో చేరుకుని బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. కళాశాల డైరెక్టర్ అధ్యాకులు విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



మునగనూరు వెంకటాద్రి కాలనీలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన



బొడ్రాయి ప్రతిష్ట ప్రారంభ పూజల్లో పాల్గొన్న తలసాని సాయి కిరణ్ యాదవ్ తదితరులు

సికింద్రాబాద్, అక్టోబర్ 15 ప్రభాతవార్తః సనత్‌నగర్ నియోజకవర్గం బన్సీలాల్‌పేట్ డివిజన్ హమాలీబస్తీలో బొడ్రాయి ప్రతిష్ట ప్రారంభ పూజలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ పూజల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, కార్పొరేటర్ హేమలత, పద్మారావునగర్ బీఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్‌లతో కలిసి పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ నెల 25న బొడ్రాయిని ప్రతిష్టించనున్నట్లు బస్తీవాసులు తెలిపారు. ఈ కార్యాక్రమంలో బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు, నాయకులు మహేష్, బస్తీ అధ్యక్షుడు సుభాష్, బస్తీకి చెందిన యాదగిరి, సత్యనారాయణ, అంజయ్య, నర్సింగ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ మేనిఫెస్టో అమోగం : లాస్య నందిత



కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 15 ప్రభాతవార్త: అన్నివర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని సిఎం కేసిఆర్ అద్భుతమైన ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించినందుకు ఆదివారం కార్కానలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా లాస్య మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో కంటోన్మెంట్ గడ్డపై బారీ మెజార్టీతో విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు నళిని కిరణ్, అనితా ప్రభాకర్, బిఆర్ఎస్ నేతలు నివేదిత, టీ.ఎన్.శ్రీనివాస్, నర్సింహ్మా ముదిరాజ్, పనస సంతోష్, తేజ్‌పాల్, వినోద్, కిరణ్, పెంట శ్రీహరి, బత్తుల నారాయణ, సదానంద్ గౌడ్, మురళీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో అత్యున్నతమైనవి విద్య ఉపాధ్యాయుడు

**కె.వి.రమణాచారి**

నాంపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త : ప్రపంచంలోకెల్లా అత్యంత విలువైన వారు విద్యనభ్యసించే విద్యార్థి, వారికి విద్యాబోధనచేసే ఉపాధ్యాయ వృత్తేనని తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు చైర్మన్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. అందుకే భారత పూర్వ రాష్ట్రపతి ఎపిజె.అబ్దుల్‌కలాం తన పదవి విరమణ తర్వాత జీవిత ఆఖరిక్షణం వరకు విద్యార్థులకు విద్యాబోధన, ఒక ఉపాధ్యాయుడుగా గడిపారని ఆయన గుర్తుచేశారు. ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్, ఎన్‌టిఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో భారతరత్న ఎపిజె అబ్దుల్‌కలాం జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఉదయం రెడ్‌హిల్స్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో బడేసాబ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు నోముల మల్లేష్, డా. బద్రినాథ్ తదితరులతో కలిసి ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తూ విద్యార్థులను అత్యుత్తమ విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు సరోజినీదేవి, శ్రీనివాస్‌యాదవ్, అబ్దుల్ సమ్మద్, సుధాకర్, జనార్దన్, అబ్దుల్ షాహర్ సమీర్ ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

## కాంగ్రెస్ గుడ్‌బై.. బిఆర్ఎస్‌లో చేరిక



కండుపా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే కా ్యంపు కార్యాలయంలో పలువురు భారత రాష్ట్ర సమితిలో చేరారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరా నగర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు దాదాపు 100 మంది ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్ల సునీల్ ఆధ్వర ్యంలో జరిగిన ఈ కార్యాక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నరసింహారావు తదితరులు హాజరు కాగా, సాయిరాం, క్రాంతి, హరి, కిరణ్, రాఖీ, మహేష్, సునీత్‌కుమార్, వినయ, నీరజ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక, మన ఆడబిడ్డ ఆత్మగౌరవాన్ని చూపే పూల వేడుక బతుకమ్మ పండుగ వివేకానందనగర్ డివిజన్, మునగపూర్‌లోని వెంకటాద్రినగర్‌లో కాలనీలలోఎంగిలిపూల బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న మహిళలు

## 'కళాదర్బార్ ప్రతిభా పురస్కారాలు'

చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త: ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళాదర్బార్ ఆధ్వర్యంలో 'కళాదర్బార్ ప్రతిభా పురస్కారాలు' ప్రదానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించనున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత పొత్తూరి రంగారావు వివరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం చిక్కడపల్లిలో జరిగింది. ఆరోజు జరిగే సభకుముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై పురస్కారాలను అందిస్తారని, సభలో విశిష్ట అతిథులుగా సినీనటులు సుమన్, కవిత, సుచిరిండియ సీఈవో డాక్టర్ వై.కిరణ్, గడ్డిపాటి హరిబాబు, లాహిరి ఇన్‌ఫ్రా సంస్థ అధినేత వై.వెంకటేశ్వరరావు, వాసవీ గ్రూప్ నుంచి కొమ్మాలపాటి శ్రీధర్, అభినందన గ్రూప్ డైరెక్టర్ ఎ.నరేంద్రకుమార్ తదితరులు పాల్గొంటారని, వివిధ రంగాలకు చెందిన వారికి సంగీత సేవారత్న, సంగీత గానరత్న, స్వరరత్న పురస్కారాలను అందించబోతున్నటుట్లు వివరించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో మాధవి, శశికళస్వామి, సురేఖామూర్తి, పొత్తూరి రంగారావు, శారదాసాయి, శీలం రమణ, చింతలపాటి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత ర్యాలీని అడ్డుకోవటం దుర్మార్గం

**కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.అనిల్ కుమార్ యాదవ్**



అనిల్‌కుమార్ యాదవ్‌ను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

ధర్నాచౌక్, అక్టోబర్ 15, ప్రభాతవార్త: శుక్రవారం ఆత్మ హత్యకు పాల్పడి, మృతి చెందిన గ్రూప్ 2 విద్యార్థిని ప్రవల్లిక ఆత్మశాంతికై శాంతి యుతంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తూ ఉంటే అరెస్ట్ చేసి అడ్డుకోవటం దుర్మార్గమని కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్, కాంగ్రెస్ నేత ఫిరోజ్‌ఖాన్‌లు ఆరోపించారు. శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టిన నేపథ్యంలో వారిని పోలీసులు అడ్డుకున్నారు. పోలలీసులు వద్దని వారించినా ర్యాలీకి ప్రయత్నించటంతో పోలీసులకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య కొంత వాగ్వివాదం జరిగి, ఉద్రిక్తత నెలకొంది. దీనితో పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రవల్లిక మృతి కేసును పక్కదారి మళ్లించే ప్రయత్నం జరుగుతోందని అనుమానంగా ఉందని, దర్యాప్తు పారదర్శకంగా జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వాజిద్‌హుస్సేన్, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ.. అభివృద్ధికి తోడ్పడుతా..



సన్నాహక సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

నిజాంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 27, 29, 30వ డివిజన్ పరిధిలోని స్థానిక డివిజన్ కార్పొరేటర్లతో జోయతి నరసింహారెడ్డి, బొర్రా దేవి చందు ముదిరాజ్, కోలన్ మీనా సునీల్ రెడ్డి, సీనియర్ నాయకులు నగేష్ చారీతో కలిసి రాబోయే ఎన్నికల నేపథ్యంలో స్థానిక డివిజన్ పరిధిలో సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లలోని పలు సమస్యలు, పరిష్కారం, అదేవిధంగా ప్రజలకు కెసిఆర్ సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరణ వంటి అంశాలపై చర్చించారు. ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి, అదేవిధంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధికి సహాయ సహకారాలు, సేవలు, పలు సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్ నాయకత్వాన్ని మరోసారి బలపరుస్తూ రాన్ను ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే గెలుపుకు కృషి చేయాలని స్థానిక డివిజన్ వాసులు, ఆయా కాలనీ అపార్ట్‌మెంట్ నివాసులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ సునీల్‌రెడ్డి, నరసింహారెడ్డి, బొర్రా చందు, బాల వెంగయ్య చౌదరి, ఆవుల జగన్ యాదవ్, యువ నాయకులు, మహిళా నాయకులు, డివిజన్ ఆయా కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఇతర ముఖ్యలు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సన్నాహక సమావేశం



పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల నేపథ్యంలో స్థానిక 31 డివిజన్ పరిధిలో మదర్ థెరిస్సా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ అభివృద్ధి పథకాల వివరణ, ఎల్లప్పుడు ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అందుబాటులో ఉంటూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తు, అదేవిధంగా నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధికి సహాయ సహకారాలు, పలు సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే కెపి వివేకానంద్ నాయకత్వాన్ని మరోసారి బలపరుస్తూ రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు పితాని శ్రీనివాసరావు, ముంగండ వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్‌లు పోచారం ప్రభాకర్,అత్తోట నాగభూషణం, వైస్ ప్రెసిడెంట్ మానేపల్లి నర్సింగరావు, జనరల్ సెక్రటరీ యర్రం దాలినాయుడు, జాయింట్ సెక్రటరీ పల్లె శ్రీనివాసరావు, ట్రెజరర్లు అద్దంకి శ్రీనివాసరావు, పోతుల శ్రీనివాసరావు, ఆర్గనైజేషన్ సెక్రటరీ సలాడి శివ, కో ఆర్డినేటర్లు డెక్కపాటి బుజ్జీ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో బతుకమ్మ సంబురాల పేరుతో హైదరాబాద్ ఫుడ్ ఫెస్టివల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్గనైజర్ చీదరి ప్రవీణ్, రాధిక, శ్రావణి, లావణ్య

## ఏడుగుడులా పోచమ్మ దేవాలయంలో పూజలు



యజ్ఞపూజలో పాల్గొన్న నాంపల్లి ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

అఫ్జల్‌గంజ్,అక్టోబర్ 15ప్రభాతవార్త: దసర నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నాంపల్లిలోని చారిత్రాత్మకమైన ఏడుగుడులా పోచమ్మదేవాలయంలో జరిగిన యజ్ఞపూజలో నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు ప్రదీప్‌అగర్వాల్,నరేందర్ బిల్లం,అరుణ్, పవన్,సాయి కురుమూర్తి,నిఖిల్ పాల్గొన్నారు.

## ప్రతిభ విద్యార్థులకు అవార్డులు




కురుమ ప్రతిభ విద్యార్థులకు అవార్డులు అందచేసిన దృశ్యం

బేగంబజార్,అక్టోబర్ 15ప్రభాతవార్త: కురుమలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు,ఎమ్మెల్సీ యెగ్గెమల్లేశం అన్నారు.ముస్లీంజంగ్‌పూల్ సమీపంలోని కురుమ స్కిల్స్,ఎడ్యుకేషన్ కమిటి చైర్మన్ గీతాగోటి నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఓయుఛీఫ్ ఎగ్జామినర్ డాక్టర్.ఎం. రాములు, జెఎన్‌టియుసి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్.ఎన్. యాదయ్య,జంటనగరాల కురుమ సంఘం వినిత్ కుమార్,ట్రస్ట్‌బోర్డు సభ్యులు కట్టుమల్లేశం, ఎ.నర్సింహ్మా, బండారు నారాయణలు హాజరై వివిధ ప్రభుత్వ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్, సర్టిఫికెట్లు అందచేశారు.ఈకార్యక్రమంలో కురుమ సంఘం ప్రతినిధులు డి.శివకుమార్, కృపాకర్, సాయినాథ్, చిగుమల్ల రాఘవేందర్,శ్రీనివాస్,చేరా శ్రీకాంత్,కె.విమల్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి సమావేశాలు



బూత్ స్థాయి సమావేశంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

కొంపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త : ఎమ్మెల్యే కెపి వివేకానంద్ సూచనల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నంబర్ 4లో సాయి కృప అపార్ట్‌మెంట్స్ ఏ, బి బ్లాక్‌లో బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం బూత్ స్థాయి బూత్ స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సువర్ణ, కె.ఉషరాణి, ఏ.జయ, జె.సుశీల, జె.లక్ష్మీ, వి.మాధవి, ఏ.కృష్ణవేణి, ఏ.శ్రీలక్ష్మీ, ఏ.శ్రీదేవి, జి.రాధికా, పి.రుక్మిణి, పి.లలిత, ఏ.పద్మశ్రీ, ఎన్.మల్లికార్జున్, జి.రవి, గాయత్రి, ఏ.ఉమా, ఎస్ యశ్వంత్, ఎం.కృష్ణ సాగర్, కె.రేవతి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల భవితవ్యాన్ని మార్చే మానిఫెస్టో



సమావేశంలో ప్రసంగిస్తున్న పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ధర్నాచౌక్, అక్టోబర్ 15, ప్రభాతవార్త: బీఆర్ఎస్ మానిఫెస్టో తెలంగాణ ప్రజల భవితవ్యాన్ని మార్చే విధంగా ఉందని తెలంగాన అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి కొనియాడారు. ఆదివారం బీఆర్ఎస్ మానిఫెస్టో విడుదల అనంతరం తెలంగాణ అడ్వకేట్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 93 లక్షల పైగా కుటుంబాలకు కేసీఆర్ భీమా కల్పిస్తామని, రేషన్ కార్డు లబ్ధి దారులకు సన్నబియ్యం పంపిణీ, ఆసరా పెన్షన్‌లు 2016 నుండి 5016కు, వికలాంగుల పెన్షన్‌లు 6,016, రైతుబంధు ఎకరానికి 16వేలు, పేద మహిళలకు నెలకు మూడు వేలు, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు 400లకే గ్యాస్ వంటి అనేక హామీలతో మానిఫెస్టో రూపొందించి ఎన్నికల బరిలో నిలుస్తున్న బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకుంటుందని అన్నారు. న్యాయవాదులు మాధవి, మంత్రి రవీందర్‌రావు, జగన్‌రెడ్డి పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్‌లు కేటాయింపులో అవకతవకలపై విచారణ జరపాలి : బిజెపి



డబల్ బెడ్ రూమ్‌ల కేటాయింపులో విచారణ జరపాలి డిమాండ్ చేస్తున్న బిజెపి శ్రేణులు

నిజాంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి, నిజాంపేట్ నందు 2520 ఇల్లు నిర్మించగా స్థానికులకి 50శాతం ఇల్లు కేటాయించడం దేవుడే ఎరుగ, కనీసం నిర్మించిన ఇండ్లని ఎన్నికల ముందు హడావిడిగా కనీసం డంపింగ్ యార్డ్ తొలగించకుండా కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ ప్రాంతాలకు చెందిన తదితరులకు ఏ విధంగా కేటాయించారో ఎవరికి తెలియదు ? కానీ 2350 ఇండ్లు కేటాయించి నిజాంపేట కార్పొరేషన్ పౌరులకు 6బ్లాకుల్లో 135 ఇల్లు మాత్రమే ఇవ్వడానికి నిజాంపేట్ మున్సిపల్ ప్రజలకు రిజర్వ్ చేశారట అదేవిధంగా గతంలో మల్లంపేటలో ఒక మహిళకి ఇందిరమ్మ ఇల్లు కేటాయించిన మళ్ళీ అదే మహిళకి (పి.భూలక్ష్మి) నిజాంపేట్ కార్పొరేషన్ బ్లాక్ నెంబర్ 4,5 అంతస్తు 9వ ప్లాట్ కేటాయించింది నిజం కాదా ? రెండు సార్లు ఒకే లబ్ధిదారులకి ఏ విధంగా ఇల్లు కేటాయించారని మీ వెరిఫికేషన్ ఎంపిక విధానం లోపబుఇష్టం కాదా ? అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ జాబితాలో వారికి మాత్రమే కేటాయించాల్సిన ఇల్లు వేరే కులస్తులకి దాదాపు 100 మంది పై చిలుకు ఏవిధంగా ఇల్లు కేటాయించారని ? ఇప్పటికైనా లబ్ధిదారుల లిస్టు తయారు ఎంపిక విధానం తప్పులు ఉన్నాయన్నది నిజం ? ఈ విధంగా కేటాయించడం వల్ల లబ్ధిదారులైన ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరగడమే కదా, అంతా పారదర్శకంగా ఎలాంటి తప్పులు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని కెసిఆర్ ప్రభుత ్వం గొప్పలు చెప్పుకుంటున్న మరి తప్పులకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా మహిళా ప్రముఖ అమలేశ్వరి, ఎస్‌టి మోర్చా అధ్యక్షులు రామచంద్రనాయక్, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి బిక్షపతి యాదవ్, కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్, బీజేవైఎం అధ్యక్షులు సాయిరెడ్డి, ఎస్టీ మోర్చా అధ్యక్షులు అశోక్ నాయక్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కుమార్‌గౌడ్, 29వ డివిజన్ అధ్యక్షులు సచిన్, అధికార ప్రతినిధి కౌశిక్ నాయుడు, 30వ డివిజన్ అధ్యక్షులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మార్చాలి

మెహిదీపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త : కార్వాన్ సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉస్మాన్ బిన్ మహమూద్ అల్‌హాజ్రిని ప్రకటించడం దారుణమని, వెంటనే ఆయనను మార్చాల్సిందేనని ఆపార్టీ కార్వాన్ నియోజకవర్గ ఏ-బ్లాక్ అధ్యక్షులు కూరాకుల కృష్ణ, బి-బ్లాక్ అధ్యక్షులు చంటి బాబులు డిమాండ్ చేశారు. అభ్యర్థిని మార్చకుంటే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. ఆదివారం లంగర్‌హౌస్ డివిజన్ బాపూనగర్‌లో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. పార్టీ కార్యక్రమాలలో ఏనాడు పాల్గొనని వ్యక్తిని కార్వాన్ అభ్యర్థిగా పార్టీ గుడ్డిగా ప్రకటించిందన్నారు. ఎన్నికలు రాగానే కొందరు నాయకులు పైరవీరులు చేసుకొని టికెట్ తెచ్చుకుంటున్నారని, దీంతో కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు ముంగి రఘుపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, అబ్దుల్ అహ్మద్, గిరి, వినోద్‌సింగ్, పరమానందం, శ్రీరాములు, రామ్‌కుమార్, ప్రేమ్ కిషోర్, సంతోష్ గౌడ్, నర్సింహారెడ్డి, వెంకట్, క్రిష్ణ, వంశీలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్నా : మంత్రి తలసాని



అపార్ట్ వాసులనుద్దేశించి మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట అక్టోబరు 15,ప్రభాతవార్త : సనత్ నగర్ నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉన్నానని, అన్ని రకాలైన అభివృద్ధి పనులు చేసానని మంత్రి, సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ఆదివారం రాంగోపాల్‌పేట డివిజన్ పీజీ రోడ్డులోని అపార్ట్‌మెంట్ వాసుల ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ సమావేశంలో ఏకగ్రీవంగా ప్రకటించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నాయకత్వంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని,ప్రజలు కూడా ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు.గతంలో పీజీ రోడ్డు,డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేదని,తాను వచ్చిన తరువాత 20 కోట్ల రూపాయాల వ్యయంతో రోడ్డు నిర్మాణ,డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేసారు.ఈ సమావేశంలో అపార్ట్‌మెంట్ సెక్రటరీ ఉమేష్ అగర్వాల్,శరత్ మంజని వినయ్,ప్రవీణ్,గోయల్,ధరమ్‌పాల్ అగర్వాల్,రోచా,మీనా చౌదరి,పుష్పా,బాప్నా తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



కార్వాన్ దర్బార్ మైసమ్మదేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అరవింద్‌కుమార్‌గౌడ్

మెహిదీపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త : దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమైనాయి. కార్వాన్ నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లోని అమ్మవార్లతో పాటు బస్తీలు, కాలనీలలో వెలసిన అమ్మవార్లకు స్థానిక భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్వాన్ దర్బార్ మైసమ్మ దేవాలయంలోని అమ్మవారు మొదటి రోజు బాలత్రిపుర సుందరీదేవి రూపంలో దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్ సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకొని అభిషేకం, హారతి, అర్చనలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి వడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ప్రత్యేక పూజల్లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి వెంకటేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి బుగిడి అనూప్ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేందర్‌సింగ్, బిజెపి కార్వాన్ నియోజకవర్గ యువ నాయకులు ఠాకూర్ యోగిరాజ్ సింగ్ నాయకులు సునీల్ యాదవ్, భక్తులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలి: శ్రీకృష్ణ పిలుపు

సైఫాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త: బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించడమే మాల మహానాడు లక్ష్యమని, ఇందుకోసం పెద్ద ఎత్తున ప్రచారం చేపడతామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ హెచ్చరించారు. ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో, వివిధ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల, ప్రభుత్వాల ఆస్తులను తెగనమ్మేసి, ఆదివాసీ, గిరిజన, దళిత, బహుజన వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. ఆయా వర్గాల మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు జరుగుతుంటే పట్టించుకొని బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. చివరకు తెలంగాణలో భారత రాజ్యాంగం నాకు వద్దు, నేను నమ్మని బహిర్గతంగా ప్రకటన చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్, ఎంపి అరవింద్‌లకు పోటి చేసే నైతిక హక్కు లేదని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో నాయకులు బి.రఘునాథ్, మహేందర్, సుంకి ప్రసాద్, మద్దెల జానికిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ముషీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా అంజన్‌కుమార్ యాదవ్

ధర్నాచౌక్, అక్టోబర్ 15, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ రాజ్యసభ సభ్యులు అంజన్‌కుమార్ యాదవ్ పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. ఆదివారం కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన అభ్యర్థుల జాబితాలో ముషీరాబాద్ నుండి అంజన్‌కుమార్ యాదవ్ పేరు ఖరారు కావటంతో స్థానిక కాంగ్రెస్ నేతలలో ఆనందం వెల్లువిరిసింది. ముషీరాబాద్ నియోజకవర్గంలో మంచి పట్టు ఉన్న నాయకుడైన అంజన్‌కు టిక్కెట్ ఇవ్వ టంతో ఈసారి ముషీరాబాద్ కాంగ్రెస్‌దేనని స్థానికులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికలలో అంజన్ తనయుడు అనిల్‌కుమార్ యాదవ్‌కు ముషీ రాబాద్ టిక్కెట్టు ఇవ్వగా ఆయన రెండవ స్థానంలో నిలిచిన విషయం విదితమే. 1961లో జన్మించిన అంజన్‌కుమార్ యాదవ్ 1978 నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అకుంటిత దీక్షతో అనేక పదవులలో సేవలు అందిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న అంజన్ కుమార్ యాదవ్‌కు ముషీరాబాద్ ప్రజల మద్దతు ఉంటుందా లేదా అనే విషయం వేచి చూడాల్సిందే.

## అన్ని వర్గాల సంక్షేమం కోసం ఏర్పాటు ఏర్పాటు చేసిన మెనిఫెస్టో: పన్నాల



టపాసులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న కార్పోరేటర్ పన్నాల

నాచారం, అక్టోబర్ 15 ప్రభాతవార్త: అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రవేశపెట్టారని మల్లాపూర్ కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం మేనిఫెస్టోను ప్రకటించిన సందర్భంగా మల్లాపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భాణసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. మరో సారి సీఎం కేసీఆర్ ముఖ్య మంత్రి కావడం ఖాయమని పన్నాల ధీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజాన్ని సన్మార్గంలో నడిపించి కాపాడేది ధర్మమే

**తెలుగు విశ్వవిద్యాలయ పూర్వ ఇన్‌చార్జి ఉపాధ్యక్షుడు ఆచార్య కొంక యాదగిరి**



ధర్మదృష్టి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న యాదగిరి, నాళేశ్వరం,

రవీంద్రభారతి, అక్టోబరు 15 ప్రభాతవార్త : నేడు అవినీతి, అక్రమాలు, దుర్మార్గాలు రాజ్యమేలుతున్నా సమాజాన్ని సన్మార్గంలోపెట్టి నడిపించి కాపాడేది మానవాళిని రక్షించేది కేవలం ధర్మమొక్కటేనని సుప్రసిద్ధ సాహితీవేత్త, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఇన్‌చార్జ్ ఉపాధ్యక్షుడు ఆచార్య కొంక యాదగిరి అన్నారు. ప్రముఖ సాహితీ పరిశోధకురాలు, రచయిత్రి నాయికోటి విద్యులత వేయిపడగలు-ధర్మదృష్టి పుస్తకాన్ని నేటి సమాజంలోకి సరైన సమయంలో ఆవిష్కరింపజేయడం సబబుగా ఉందన్నారు. ఎన్జీవో నెట్‌వర్క్ సౌజన్యంతో విమల సాహితి సమితి ఆధ్వర్యంలో సుప్రసిద్ధకవి, సభాసామ్రాట్ కళారత్న డా. బిక్కికృష్ణ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య యాదగిరి గౌరవ అతిథులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డా. నాళేశ్వరం శంకరం, డా. దేవన్న, డా. విద్యాధరరావు, శ్రీదేవి, మంజుల, సంగమేశ్వర్, డా. శ్యాంప్రసాద్, రచయిత్రి ఎన్.విద్యులత నగేష్ తదితరులతో కలిసి వేయిపడగలు-ధర్మదృష్టి పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.

### బాల త్రిపురసుందరీ దేవి అవతారంలో అమ్మవారు



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న నర్సింగరావు

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఫిల్మ్‌నగర్ మాగంటి కాలనీలోని విజయ కనకదుర్గ ఆలయంలో ఆదివారం బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఈ పూజల్లో ఫిల్మ్‌నగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడ మామిడి నర్సింగరావు, ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, పాల లక్ష్మయ్య, బలవంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వం బీసీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తుంది

**వకుళా భరణం కృష్ణమోహన్**




సమావేశంలో అభివాదం చేస్తున్న వకుళా భరణం కృష్ణమోహన్

హైదరాబాద్, అక్టోబర్ 15 ప్రభాతవార్త: బీజేపీ ప్రభుత్వం బీసీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తుందని బీసీ కమిషన్ చైర్మన్ డా. వకుళా భరణం కృష్ణమోహన్ ఆరోపించారు. ఖైరాతాబాద్‌లోని మోక్షగుండం విశ్వేశరయ్య హాల్లో ఆదివారం భారతీయ ఓబీసీ సమైక్య జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వకుళాభరణం కృష్ణమోహన్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ చట్టసభల్లో రిజర్వేషన్లపై బీసీ బిలుల్లు ఓబీసీ సబ్‌కోటాను చేర్చాలని, మహిళా బిల్లులో సబ్‌కోటా చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకు జాతీయ ఉద్యమం డిసెంబర్ నెలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ ప్రధర్శన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. కేంద్రం బీసీలను పూర్తిగా విస్మరిస్తుందని ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఉండాల్సిన లక్షణం కాదన్నారు. సమాఖ్య అద్యక్షుడు కె. కోటేశ్వర్‌రావు సభాధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి సామాజిక వేత్తలు, ఉద్యమకారులు, భారీ స్థాయిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత బిఎస్‌రాములు, జైళ్ల శాఖ రీటైర్డ్ ఐజీ నరసింహతో పాటు పలువురు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యం మెరుగుపడాలి

**ఒయూలో చండీహోమం**



తార్నాక, అక్టోబర్ 15 ప్రభాతవార్త: మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షిస్తూ ఆదివవారం ఉస్మానియా యూనివర్సిటీలోని అమ్మవారి ఆలయంలో చంద్రబాబు అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు తలారి శ్రీనివాస్ ఆద్వర్యంలో చండీహోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. చంద్రాబాబు, ఆయన సతీమణి భూవనేశ్వరి దంపతుల పునుగునిల్ల గోత్రంతో హోమం చేశామని తలారి పేర్కొన్నారు. బాబు నిర్దోశిగా బయటకు వస్తారని ఆయన ధీమ వ్యక్తం చేశారు. అమ్మవారి దీవెనలతో ఆయన త్వరలో బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## మతసామరస్యానికి ఉర్సు ఉత్సవాలు ప్రతీకా : జంపనప్రతాప్



బోయిన్‌పల్లి ఉర్సు ఉత్సవాల్లో జంపనప్రతాప్

కంటోన్మెంట్, అక్టోబర్ 15 ప్రభాతవార్త: ఉర్సు ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. కంటోన్మెంట్ 1వ వార్డు న్యూ బోయిన్‌పల్లి నందమూరి నగర్‌లోని దర్గా హజ్రత్ సయ్యద్ నసిరుద్దీన్ ఖాద్రి ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు షిరాజ్, షకీబ్, హర్షద్, మున్నా, జావేద్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి పూజలు చేసిన భజరంగ్‌సేనా ప్రతినిధులు



బేగంబజార్, అక్టోబర్ 15ప్రభాతవార్త: పాతనగరంలో ఉన్న చారిత్రాత్మకమైన కట్టమైసమ్మ కాళీమాతా అమ్మవారి దేవాలయంలో దసర నవరా త్రి ఉత్సవాలను పురస్కరించుకుని భజరంగ్‌సేనా ప్రతినిధులు కుటుంబ సమేతంగా పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు.ఈకార్యక్రమంలో భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త,ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా,మహిళా అధ్యక్షురాలు రంజనీ శ్రీరామోజీ,సలహాదారులు సునీల్ అగర్వాల్,వినయ్‌తివారి, నీలేష్,శైలజ, జగదీష్‌గౌడ్,దేవాలయం కమిటి ప్రతినిధులు బొల్లుజగన్, బొల్లుపెంటయ్య, పవన్, ఆలయపూజారులు పాల్గొన్నారు.

## సీతారాంబాగ్ రామమందిరంలో ప్రారంభమైన భారత భాగ్య సమృద్ధి యజ్ఞం

గోషామహల్,అక్టోబర్ 15ప్రభాతవార్త:భారత దేశ సర్వతోముఖాభివృద్ధికై,భారతీయుల శ్రేయసస్సు కాంకిస్తూ ప్రపంచ శాంతి,సామరస్యాన్ని కాపాడడానికి,భాగ్యనగర పురోభివృద్ధిని కోరుకుంటూ సనాతన ధర్మ సంప్రదాయాలకు అనుగుణగా మహా యజ్ఞాన్ని ప్రారంభించారు. సహస్ర చండీ సహిత మహా రుద్ర కామేశ్వర,కామేశ్వరి యాగం జరుగుతుందన్నారు. 36రకాల వైధిక విదుల,12 రకములైన కళ్యాణాలతో పాటు పలు విధములైన హోమాలు కూడా జరుగుతాయన్నారు. లతామా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ మాధవిలత, ఆర్.ఎల్.ఎన్‌రావు,యమన్‌సింగ్ పాల్గొన్నారు.

### బాల త్రిపురసుందరీ దేవిగా అమ్మవారు

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఫిల్మ్‌నగర్ మాగంటి కాలనీలోని విజయకనకదుర్గ ఆలయంలో ఆదివారం బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఈ పూజల్లో ఫిల్మ్‌నగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడ మామిడి నరి సింగరావు, ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, పాల లక్ష్మయ్య, బలవంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటికలో సుందరీకరణ పనుల పరిశీలన



హైదర్షాకోటలోని శ్మశాన వాటికలో సుందరీకరణ పనులు పరిశీలిస్తున్న బండ్లగూడ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

నార్సింగి, అక్టోబర్ 15 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్‌లో జరుగుతున్న సుందరీకరణ పనులను డిప్యూటీ మేయర్ పి.రాజేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మనిషి అంతిమంగా శ్మశానానికే చేరుకుంటాడని, అంత్యక్రియలలో పాల్గొనేందుకు వచ్చే వారికి అహ్లాదకరమైన వాతావరణంను ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. శ్మశాన వాటికలా కాకుండా అందమైన ఉద్యానవనంగా హైదర్షాకోట్ స్మశాన వాటికను తీర్చిదిద్దుతున్నామన్నారు. అంత్యక్రియలలో పాల్గొనేందుకు వచ్చే వారికి అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. హృదయాలను హత్తుకునేలా పచ్చిక బయళ్లు, రంగు రంగుల పూల మొక్కలు, లింగాకారంలో మొక్కలను పెంచుతున్నామని వివరించారు. ఇలాంటి మంచి పని చేసే అవకాశం మాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ శ్రీనాథ్‌రెడ్డి, హైదర్షాకోట్ పుర ప్రముఖులు కుమార్ యాదవ్, సదానంద్‌గౌడ్, సంగీతం దశరత్, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే బుడగ జంగాలకు ఇళ్లు కట్టిస్తాం

**బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి**



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న 250మంది బుడగ జంగాలకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి

నార్సింగి, అక్టోబర్ 15 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బుడగ జంగాలకు ఇళ్లు కట్టించి ఇస్తామని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గంధంగూడ, బైరాగిగూడ ప్రాంతాలలో ఉంటున్న 250.మంది బుడగ జంగాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అందరికి కృష్ణారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని, అర్హులందరికి ఇళ్లు, తెల్ల రేషన్ కార్డులు, పింఛన్లు ఇప్పిస్తామని వాగ్దానం చేశారు. గృహలక్ష్మి కింద 200.యూనిట్ల ఉచిత కరెంటు, రూ.4.వేల పింఛన్లు, రూ.10.లక్షల బీమా పతకం, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6.గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు అభివృద్ధిని మరిచి, దోచుకోవడం, దాచుకోవడం చేశాయని ఆరోపించారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ సర్కారు గత ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో పెట్టిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఏబ్లాక్ అధ్యక్షులు దప్పు నవీన్ కుమార్, నాయులు సుధాకర్, శ్రీనివాస్, విష్ణు, శంకర్, మక్బుల్, కుమార్ యాదవ్, కృష్ణారెడ్డి, బాల్‌రాజ్, నర్సింగ్, శ్రీనివాస్, టింకురెడ్డి పాల్గొన్నారు.

## తొమ్మిది రోజుల పాటు నిత్యాన్నదానం



ధర్నాచౌక్, అక్టోబర్ 15, ప్రభాతవార్త: దేవి శరన్నవరాత్రి సందర్భంగా తొమ్మిది రోజుల పాటు జైభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్య అన్నదానం నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం బర్కత్‌పురాలోని జైభవాని యూత్ అసోసియేషన్ దేవి నవరాత్రుల మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను అసోసియేషన్ ప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈరోజు కుంకుమార్చన, వేదపారాయణతో దేవీ నవరాత్రులు ప్రారంభం అయ్యాయని, ఈనెల 24 న కుంకుమార్చన అనంతరం అమ్మవారి నిమజ్జనంతో నవరాత్రి ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ప్రతి రోజు మండపం వద్దనే భక్తితో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఈనెల 22న సద్దుల బతుకమ్మ వేడుకలు ఉంటాయని, అదేవిధంగా ప్రతి నిత్యం వెయ్యి మందికి అన్నదానం ఉంటాయని వివరించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతిని ధులు ఏ.సూర్య ప్రకాష్‌సింగ్, పీ.ఎస్. సురేష్, పి.వివేకానంద, పి.సుధాకర్‌రావు, గోపాల్ బాశెట్టి, మనోహర్ బాశెట్టి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు వ్యతిరేకమా?

**మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమం ఊసేలేదు**

**సమస్యలపై పోరాటం కొనసాగుతుంది : టిడబ్ల్యుజేఎఫ్**

చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త: సిఎం కెసిర్ విడుదల చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేకపోవడం బాధాకరమని తెలంగాణ వర్కింగ్‌జర్నలిస్టు ఫెడరేషన్(టిడబ్ల్యుజేఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అధికార బిఆర్ఎస్ పార్టీ జర్నలిస్టులకు పూర్తి వ్యతిరేకం అన్న విషయం ఈ మేనిఫెస్టోతో స్పష్టమైందని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎలాంటి హామీ ఇవ్వకుండా కేవలం అక్రిడేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులకు సబ్సిడీపై గ్యాస్ సిలిండ్ ఇస్తామనడం, ఆరోగ్య రక్ష కింద వైద్య సదుపాయం కల్పిస్తామని చెప్పడం సిగ్గుచేటని,ఇది జర్నలిస్టులను అవమానించడమేనని అన్నారు. గత ఎన్నికల్లో జర్నలిస్టుల సంక్షేమాన్ని మేనిఫెస్టోలో చేర్చి అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందని విమర్శించారు. సిఎం కెసిఆర్ జర్నలిస్టులకు అనేకసార్లు హామీలిచ్చారే తప్ప అమలు చేయలేదని, చివరికి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేదాకా కూడా జర్నలిస్టుల సంక్షేమానికి ఏమి చేయలేదని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చినా జర్నలిస్టులకు మేలు చేస్తుందన్న నమ్మకం లేదని, ప్రభుత్వం పట్ల తెలంగాణ జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని తెలిపారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

**ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కాశీం**




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కాశీం

సైఫాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త: అన్ని వర్గాల ప్రజలకు డా.బి.ఆర్.అంబేద్కర్ రచించి ఇచ్చిన రాజ్యాంగాన్ని దళితులు కాపాడుకోవాలని, రాజ్యాంగాన్ని కాపాడుకోలేకపోతే మనల్ని కాపాడేవారు ఎవరూ లేరని ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కాశీం హెచ్చరించారు. రాజ్యాంగాన్ని పాలకులు సక్రమంగా అమలు చేయకపోవడం వల్లనే దళితులు ఇంకా అభివృద్ధికి చోచులేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సైఫాబాద్‌లోని సామ్రాట్ కాంప్లెక్స్‌లో జరిగిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర మహాసభలలో ఆయన ప్రసంగించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్ళు గడిచినా దళితులు స్థితిగతుల్లో మార్పు రాలేదని, ఆర్థిక, రాజకీయ, అంటరాని తనం, సామాజిక అసమానతలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కారంచెడు, చుండూరులో దళితులపై హత్యలు జరిగినప్పటికి నిందితులకు శిక్షలు పడలేదని, కేసులు కోట్టివేయబడ్డాయని, న్యాయ వ్యవస్థ మనచేతుల్లో లేదన్నారు. రాజ్యాంగం అందరికి సమాన హక్కులు కల్పించిందన్నారు. సమతా సైనిక్ దళ్ జాతీయ చైర్మన్ డా. హెచ్.ఆర్.గోయల్, రాష్ట్ర అధ్యక్షుడు దాసరి లక్ష్మయ్య మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛా, సమానత్వం, న్యాయం సమానంగా సక్రమంగా అందడానికి కులం, మతం, వర్గం, జాతి, ప్రాంతం, స్త్రీ-పురుష వివక్షత లేని సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని గుర్తు చేశారు. యువతీ, యువకులకు అంబేద్కర్ సిద్ధాంతాలు బోధించి, వారిని మానసికంగా, నైతికంగా తీర్చిదిద్దడం తమ సంస్థ లక్ష్యమన్నారు. యువతలో చట్టం, న్యాయం పట్ల అవగాహన పెంపొందించి క్రమశిక్షణ గలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి తమ సంస్థ ఎంతో కృషి చేస్తున్నదన్నారు. ఈ మహాసభలలో దళ్ జాతీయ నాయకులు అశోక్‌శిండే,ఎస్.చంద్రయ్య, వైజ్‌నాథ్, డి.యాదయ్య, వై.శ్రీనివాస్, డి.లక్ష్మయ్య, ఎం.విజయ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 119 స్థానాల్లో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ పోటి

సైఫాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాలకు పోటీ చేస్తామని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ మైనార్టి విభాగం జాతీయ అధ్యక్షుడు బిషప్ దాసన్న ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన పార్టీ రాష్ట్రస్థాయి సమావేశంలో ఆయన నేషనల్ పీపుల్స్ ఫ్రంట్ కన్వీనర్ సి.హెచ్.బాలకృష్ణ, పార్టీ జాతీయ అధ్యక్షుడు కె.బి.శ్రీధర్‌తో కలిసి మాట్లాడుతూ రెండు రోజుల్లో పార్టీ తొలి జాబితాను విడుదల చేస్తామని చెప్పారు. కులమతాలతో సంబంధం లేకుండా అన్ని వర్గాలకు ముఖ్యంగా యువత, మహిళలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. త్వరలో పార్టీలో ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు అన్ని నియోజకవర్గాలలో నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతున్నదని, మద్యం ఏరులై పారుతున్నదని, మాదక ద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఉదయలక్ష్మి, మోహన్‌గాంధీ, భాషా, దశరధం, వాసుదేవరావు, నవీన్, శివకుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ధార్మిక సాహిత్య వేదికల ద్వారా సహృద్భావ వాతావరణం

చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త: ధార్మిక సాహిత్య వేదిక తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో 'విశ్వ కారుణ్యమూర్తి ప్రవక్త మహ్మద్' అంశంపై ప్రసంగ కార్యక్రమం ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వాహక సంస్థ అధ్యక్షుడు అధ్యక్షుడు షోయెబ్ ఉల్ హఖ్ తాలిబ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో గిడుగు ఫౌండేషన్ అధినేత్రి గిడుగు కాంతికృష్ణ, తెలంగాణ రచయితల సంఘంరాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు బిక్కి కృష్ణ, నిర్వాహక సంస్థ కన్వీనర్ మహ్మద్ అబ్దుల్ రషీద్, సమన్వయకర్త ఖాజా మసీహ్ ఉద్దీన్ అబూ నబీల్ తదితరులు పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం వల్ల మతాలు, కులాల మధ్య సహృధ్భాత వాతావరణం ఏర్పడడమేకాకుండా ప్రశాంత వాతావరణం ప్రజ్వరిల్లే అవకాశం ఉంటుందని అన్నారు.

**PUBLIC NOTICE**
**(FOR LOST DOCUMENTS)**

This is to inform that my client, **NITISHA GUNDELLI, W/O PALURU MURALI SEETA RAMA SAI**, Age 34, R/O Hyderabad, lost original linked documents while traveling in auto 1178/2011 (6/5/2011), 2814/ 2010 (27/ 12/2009), 1282/ 2007 (25/1/2007) of SRO NARAPALLI (1529), documents 11936/ 2003 (1/10/2003), 379/ 2001 (22/ 1/2001), 4047/2000 (25/ 10/ 2000) of SRO GHATKESAR (1517) and 1569/1985 of SRO UPPAL(1507) of Plot no 85 Part, consisting of 264 sq yards, in Sy.No.2/C, situated at Chengicherla, Ranga Reddy Dist. Public are hereby informed that if the said documents are found, intimate to the undersigned.

**J. RANGA RAO, M.A.,**
L.L.B., Advocate,
H. No. 1-6-77/A,
Opp Ramalayam,
Chaitanyapuri Colony,
Hyderabad - 500060.
**Cell Number: 9849205963**

**IN THE COURT OF THE HON'BLE III ADDL. SENIOR CIVIL JUDGE : RANGAREDDY DISTRICT AT L.B.NAGAR.**
**I.P.NO. 28 OF 2016**

Between :
O. Chandra Sekhar, S/o. O.V. Ramana Rao.
**....Petitioner/ Insolvent**
**AND**

1. M/s.Aarush Building Materials, Rep. by Sri. Malakondaiah, Marrijaganadham, 304, Sri Rama Enclave, 8-3-944/15, Yellareddyguda Lane, Ameerpet, Hyderabad- 500 004. 2. M/s.Ultratech Building Products, MIG-14, Sector-8, MVP Colony, Visakhapatnam, Andhra Pradesh, Rep. by Sri. Sushil Kumar Pathak. 3. Sri.V.Surender, S/o. Sekharaiah, Aged : Major, R/o. H.No.5-74/1, Gurramguda, Saroornagar, Hyderabad. 4. Sri. V. Shyam Sunder Reddy, S/o. V.Seshi Reddy, Aged : Major, R/o.H.No.1-7-23/B, Street No.8, Habsiguda, Hyderabad-07. 5. Sri. Paresh Pater, S/o. not known, Aged : Major, R/o. H.No. 4-70-26/3, Opp: Nagole Ring Road, Hyderabad.
**.Respondents/Creditors Nos.1, 2, 4, 11 & 12**

Whereas my client filed the above IP to declare him as Insolvent and discharging from all his liabilities and Debts against the Respondents/ Creditors and / or against all claiming for the Respondents with the aid and help of the Petitioner's Blank-signed documents And the matter is posted for objections / claims of anybody concern, if any. Hence, if anybody is / are having any objections / claims they may appear before the above said court on **31-10-2023 at 10.30 AM**, either in person or through an Advocate, failing which the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT//

**G. NARESH KUMAR**
Advocate
Off: 16-9-749/41,
AjanthaColony, Race Course Road,
OldMalakpet, Hyderabad -36.
**Mob:98483 56307**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client **Mr. MIRZA MAZHER ALI BAIG, S/o. MIRZA ALI RAZA BAIG**, aged about 48 years, Occupation: Govt Employee, R/o H.No.22-3-76/1, Durab Jung Lane, Yakutpura, Charminar, Hyderabad- 500 023, T.S, has lost his original Link document i.e.Original Sale deed Document No.5559 of 1988, executed on: 30-04-1988 registered at Hyderabad East on: 09-05-1988 in transit at Hayathnagar Bus Stand on 10-10-2023. Whoever finds it is hereby requested to return the same to the undersigned immediately. Anyone found in possession inspite of this notice will be deemed to be in unauthorized and illegal possession of the same and shall be liable for prosecution for any misuse of the same.

**P.VENU GOPAL**
ADVOCATE
H.No.5-7-68, Ploto.207-209/B, B.N.ReddyNagar,
Vanasthalipuram,
**Ph:9849367961, 8885414354**
Dated: 15-10- 2023
Hyderabad-500 070
**E-mail:pvgopal.legal@gmail.com**

## కాంగ్రెస్ పార్టీకి రాగిడి లక్ష్మారెడ్డి రాజీనామా


విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 15 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆదివారం హబ్సిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు పార్టీ నేతలతో కలిసి ప్రసంగించారు. పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లు అమ్ముకున్నారని ఆరోపించారు. తనను డబ్బులు డిమాండ్ చేయడంతో తాను ఇవ్వలేదని, సీనియర్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. సునీల్ కొనుగోలు చేసిన సర్వేలో తన పేరు ఉందని, దీనిపై దేవాలయంలో ప్రమాణం చేసేందుకు కూడా సిద్ధమని పేర్కొన్నారు. 25 ఏళ్ల పార్టీ కోసం పనిచేసిన తనను బలిపశువు చేశారని, రేవంత్‌రెడ్డి సంగతి తేల్చుకుంటానని, 2 రోజుల్లో తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల బరిలో ఉంటానని, కాంగ్రెస్ పార్టీని ఓడించి తీరుతానన్నారు. కాంగ్రెస్ పార్టీలో నియంత పాలన సాగుతుందని, గత గ్రేటర్ ఎన్నికల్లో డబ్బులు ఇవ్వక పోవడంవల్లే తనకు టిక్కెట్ ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మేడల మల్లికార్జున్‌గౌడ్, పి.నరసింహారెడ్డి, మర్రి రంజిత్‌రెడ్డి, ఆశు, గణేష్‌నాయక్, సమద్, పలువురు పార్టీ డివిజన్ల నేతలు తమ రాజీనామాలు చేసినట్లు ప్రకటించారు.

**రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ దహనం :** కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డికి టిక్కెట్ కేటాయించకపోవడంపై హబ్సిగూడలో కాంగ్రెస్ పార్టీ నేతలు పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ దహనం చేశారు. రేవంత్‌రెడ్డి నియంతగా వ్యవహరిస్తున్నారని, గెలిచే అభ్యర్థులకు కాకుండా పార్టీని ఓడించేందుకు కంకణం కట్టుకున్నారని పలువురు విమర్శించారు. రేవంత్‌రెడ్డి ఉప్పల్‌కు వస్తే తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు.

## ప్రజలు హర్షించే విధంగా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో : అర్కల కామేష్‌రెడ్డి


జిల్లెలగూడలో బాణసంచా కాల్చి సంబరాలు చేస్తున్న కామేష్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని మీర్‌పేట్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం కార్పొరేషన్‌లోని జిల్లెలగూడలో వివేకానంద విగ్రహం చౌరస్తాలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా కామేష్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ సిఎంగా, సబితా ఇంద్రారెడ్డి మంత్రి అవడం ఖాయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ మహిళాధ్యక్షురాలు పద్మారెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు హేమునాయక్, గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ పంతంగి మాధవి వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ సిద్దాల అండాలు అంజయ్య, దయానంద్ ముదిరాజ్, అనిల్, సుదర్శన్, గోపియాదవ్, లత శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

**జల్‌పల్లి, శ్రీరామ కాలనీలలో..** సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా జల్‌పల్లి మున్సిపాలిటీలోని జల్‌పల్లి, శ్రీరాం కాలనీలలలో నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యాంజాల జనార్ధన్, సూరెడ్డి సత్తిరెడ్డి, వాసుబాబులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** దిల్‌సుక్‌నగర్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గుండా మల్లయ్యగుప్తా తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి 25వ తేదీవరకు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రతిరోజు అమ్మవారు కొత్త రూపంలో దర్శనం ఇస్తారని భక్తుల అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు


పూజలు నిర్వహిస్తున్న యాదగిరి, రాజేశ్వరరావు తదితరులు


బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్న కార్పొరేటర్లు భాగ్యలక్ష్మి అరుణ తదితరులు

**మలక్‌పేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** మలక్‌పేటలోని మూసారాంబాగ్ శ్రీ దుర్గారాజరాజేశ్వరి త్రిశక్తి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయాధ్యక్షుడు జూకంటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కాటపల్లి రాజేశ్వరరావు తదితరులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీన ఆలయంలో సామూహిక కుంకుమార్చన, 18న కాటపల్లి మైసమ్మ, అండాలు రాజేశ్వరరావు కుమారుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ, 20వ తేదీన లక్ష పుష్పార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌యాదవ్, జంగయ్యగౌడ్, యాదగిరియాదవ్, మావురపు నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు. **ఓల్డ్‌మలక్‌పేటలో...** ఓల్డ్ మలక్‌పేటలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఛైర్మన్ డాక్టర్ ఉమారెడ్డి ఆధ్వర్యంలో భక్తులు అన్ని సౌకర్యాలు కల్పించామని కార్యనిర్వాహక కార్యదర్శి జె.మార్తాండరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, వెంకటరమణా రెడ్డి, పూజారులు సురేష్‌శర్మ, త్రయంబకేష్ తదితరులు పాల్గొన్నారు.

**మూసారాంబాగ్ డివిజన్‌లో...** మూసారాంబాగ్ డివిజన్ లక్ష్మినగర్ సంక్షేమ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలో కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మి, జంగం శ్వేతమధుకర్‌రెడ్డి, కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో పున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి, గాయత్రి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **అజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో...** మూసారాంబాగ్‌లో జరిగిన బతుకమ్మ ఉత్సవాలలో మలక్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడా లేనివిధంగా నిర్వహించే ప్రత్యేకమైన రంగురంగుల పూల పండుగ బతుకమ్మ ఉత్సవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చల్లూరి రఘునందన్ రెడ్డి, అభిషేకం, వంగాల ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలను పరిష్కరిస్తాం : మైనంపల్లి


సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

**మల్కాజిగిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్‌మెట్ ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను వివరించి తెలపడం జరిగింది ఈ సందర్భంగా కాలనివాసులు మాట్లాడుతూ ముదిరాజు సంఘం స్మశానవాటిక, గౌడ సంఘం స్మశానవాటిక సమస్యలు పరిష్కరించాలని కాలనీలో ఉన్న పాత టెంపుల్స్ అభివృద్ధికి సహకరించాలని ఓల్డ్ నేరేడ్‌మెట్‌లో మహిళా భవనం కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు.

**ప్రగతినగర్‌లో...** మౌలాలి డివిజన్ పరిధిలోని ప్రగతినగర్‌లో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాలనీవాసులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టబోయే ఆరు పథకాలు గురించి ప్రజలకు తెలుపాలన్నారు. అనంతరం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలకు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎన్‌వి సతీష్ కుమార్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, పార్టీలో జాయినింగ్ ఆయిన వారు తదితరులు పాల్గొన్నారు

## శివసాయినగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక


శివసాయినగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మల్లేష్‌యాదవ్

**తుర్కయాంజల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** తుర్కయాంజల్ మున్సిపాలిటీ శివసాయినగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవంగా కాలనీ వాసులతో ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా శివర్ధన్, రామస్వామి, గోపాల్‌రెడ్డి, అధ్యక్షుడిగా వంగూరి మల్లేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా అందుగుల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా జంగారెడ్డి, సంయుక్త కార్యదర్శి మంగళనాయక్, కోశాధికారి శ్రీనివాస్, ప్రచారకార్యదర్శిగా హనుమంతు, ఇతర కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మల్లేష్ మాట్లాడుతూ కాలనీవాసులు, అధికారులు ప్రజాప్రతినిధులు సహకారంతో కాలిన అభివృద్ధికి కృషి చేస్తానని వారు తెలిపారు.

## మామిడిపల్లిలో బిజెపి ఆధ్వర్యంలో ఛాయ్ పే చర్చ

**సరూర్‌నగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని మామిడిపల్లి గ్రామంలో ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో ఛాయ్ పే చర్చ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి బిజెపి నాయకులతో కలిసి గ్రామస్తులతో భేటీ అయ్యారు. ఈ మేరకు ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం ఆయన పలువరు గ్రామ పెద్దలు, వారి కుటుంబ సభ్యులను కలిసి బిజెపికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, మామిడిపల్లి నాయకులు ఈరంకి వేణుగౌడ్, నరేష్ యాదవ్, రంగనాథ్, పద్మారావు, ఎండి నయీం, గణేష్ గౌడ్, విశ్వనాథ్‌గౌడ్, విఘ్నేష్, ఈరంకి నర్సింహగౌడ్, ఆదిల్ల పురుషోత్తంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎల్‌బినగర్ నియోజకవర్గంలో గెలుపు ఓటములను నిర్దేశించేది సిపిఐ : రవీంద్రచారి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** ఎల్బీనగర్‌లో గెలుపోటములను నిర్దేశించే శక్తి సిపిఐ పార్టీకే ఉందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి పేర్కొన్నారు. సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం న్యూనాగోల్ దాంగేభవన్‌లో ఆదివారం బోడ్డుపల్లి క్రిష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ దేశంలోని మధ్య తరగతి బ్రతుకులు చితికిపోయాయన్నారు. రాష్ట్రంలో నీళ్ళు, నిదులు, నియామకాలు, సబ్బండవర్గాల పోరాటాలు ద్వారా కొట్లాడి 1300 పైచిలుకు ప్రాణ త్యాగాలద్వారా సాదించుకున్న తెలంగాణ దొరలపాలైందని, కేసిఆర్ ఇచ్చిన ఒక్కహామీ నెరవేర్చలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి,ప్రవీణ్‌కుమార్‌గౌడ్, సుదాకర్, రాములుగౌడ్, సురేష్, సక్రునాయక్, శ్రీదేవి, సుభద్ర, సరిత, అరుణ, కళ్యాణి, నాగేష్ పాల్గొన్నారు.

## బిజెపి సత్తా చాటాలి: అందెల శ్రీరాములు

**సరూర్‌నగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సిరిపురం యాదయ్య గ్రౌండ్ (మున్సిపల్ మైదానం)లో సోమవారం సాయంత్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన గర్జన సభను విజయవంతం చేసి బిజెపి సత్తా చాటాలని నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన సభ ఏర్పాట్లు జరుగుతున్న మున్సిపల్ మైదానాన్ని పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరయ్యే ఈ సభను విజయవంతం చేసి బిఆర్ఎస్, కాంగ్రెస్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జన గర్జన సభ ఇంఛార్జి కడారి జంగయ్య, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు సామ సంజీవరెడ్డి, నడికుడ యాదగిరి, కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, పార్టీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి శూరకర్ణారెడ్డి, చిత్రం శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బద్దం పరుశరామ్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం..

**నేరెడ్‌మెట్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** మల్కాజిగిరి నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంబీసి చైర్మన్ నంకదింటి శ్రీధర్ పేర్కొన్నారు. ఆదివారం బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశరామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమాశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హాయంలోనే నిరుపేద ప్రజలు అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీయనిర్ నాయకులు క్రిష్ణమూర్తి, రంపె చంద్రమౌళి, కంసనాబాద్ వెంకటేష్ చారి, ఎం.ఆర్ శ్రీనివాస్, గుండి రమ్‌చందర్, ఫరీద్, కరీం, ప్రభాకర్, బాలక్రిష్ణ, ఉమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి కేటిఆర్‌తో లక్ష్మారెడ్డి బేటి

**ఉప్పల్, అక్టోబరు 15 ప్రభాతవార్త :** రాష్ట్రమంత్రి కేటిఆర్‌తో ఆదివారం ఉప్పల్ అసెంబ్లీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బేటి అయ్యారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ ఇంచార్జీ రావుల శ్రీధర్‌రెడ్డితోపాటు, బండారి లక్ష్మారెడ్డి మంత్రి కేటిఆర్‌తోపాటు, ఎంపి కల్వకుంట్ల కవిత, పలువురు మంత్రులను కలిశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఉప్పల్ నుంచి భారీ మెజార్టీతో గెలిచి రావాలని మంత్రి కేటిఆర్ సూచించారు. బండారి లక్ష్మారెడ్డికి పార్టీ బీఫాం అందజేయడంతోపాటు, పార్టీ నుంచి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## రెండవ విడతలో కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీం పట్నం నియోజకవర్గ టికెట్ ప్రకటన....

### అన్ని సామాజిక వర్గాలకు సమ ప్రాతినిథ్యం కల్పించే క్రమంలోనే మొదటి విడతలో మల్‌రెడ్డికి దక్కని అవకాశం


మల్‌రెడ్డి రంగారెడ్డి

**హయత్‌నగర్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ మొదటి విడతలో 55 మంది పేర్లనే ప్రకటించడం వెనుక పలు సామాజిక, రాజకీయ కారణాలు ఉన్నట్లు అధికారిక సమాచారం. మొదటి విడతలలో 72మంది అభ్యర్థులను ప్రకటించాలని అనుకున్నా ఆయా సామాజిక వర్గాలకు సమ ప్రాతినిథ్యం ఇస్తున్నామన్న భావన కల్పించే క్రమంలో కొన్ని కీలక నియోజకవర్గాలకు అభ్యర్థుల ప్రకటనను 2వ విడతకు వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే 55మంది అభ్యర్థులను ప్రకటించినట్లు సమాచారం. ఏఐసీసీ ప్రకటించిన తొలిజాబితా అభ్యర్థులలో పావువంతు అభ్యర్థులు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. వెలమ సామాజిక వర్గానికి చెందిన వారు దీనికి అదనం. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సంబంధించి మల్‌రెడ్డి రంగారెడ్డిని మొదటి విడతలో అభ్యర్థిగా ప్రకటించాల్సి ఉండగా... రెడ్డి సామాజిక వర్గానికి ఎక్కువ ప్రాతినిథ్యం ఇస్తున్నారన్న భావన వస్తుందనే రెండో విడతలో ప్రకటిస్తానన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ సర్వేలు సైతం మల్‌రెడ్డి రంగారెడ్డికి అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఐదేళ్లుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడిన ఆయనకు టికెట్ తప్పకుండా ఇస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రంగారెడ్డితో పాటు మరికొందరు టికెట్ ఆశించినా సీనియారిటీ, క్షేత్రస్థాయిలో పార్టీపై ఆయనకు ఉన్న పట్టు, పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని ఏఐసీసీ పెద్దలు, టీపీసీసీ అధ్యక్షులు గమనించి ఆయనకే ఇబ్రహీంపట్నం టికెట్ కన్ఫార్మ్ చేసినట్లుగా తెలుస్తోంది. పదేళ్లుగా నియోజకవర్గంలోని పార్టీ నాయకుల మంచిచెడులు, కష్టనష్టాలు తెలుసుకుంటూ వారి వెన్నంటి ఉన్నారు. ఈ క్రమంలో పార్టీ శ్రేణులు సైతం రంగారెడ్డికే టికెట్ దక్కుతుందన్న ఆశాభావంతో ఉన్నారు. మొదటి విడతలో మల్‌రెడ్డి పేరును ప్రకటించక పోవడంతో కొంతమేర నిరాశతో ఉన్నా... రెండో విడతలో తప్పని సరిగా ఆయనకే ఇబ్రహీంపట్నం టికెట్టు వస్తుందన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్, అక్టోబరు 15 ప్రభాతవార్త :** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డికి పార్టీ అధిష్టానం టిక్కెట్ కేటాయించింది. ఈ మేరకు పార్టీ ఎఐసిసి ప్రధాన కార్య దర్శి కె.సి.వేణుగోపాల్ ఆదేశాలు జారీ చేశారు. గతంలో రామంతాపూర్ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా పని చేసిన ఎం.పరమేశ్వర్‌రెడ్డి బికాం వరకు చదువుకున్నారు. ఆయన భార్య ఎం.రజితరెడ్డి ప్రస్తుతం ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్‌గా పనిచేస్తు న్నారు. గత గ్రేటర్‌ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఇద్దరు కార్పొరేటర్లు ఎన్నికకాగా, వీరిలో కాంగ్రెస్ నుంచి ఎం.రజితరెడ్డి ఒకరున్నారు. గతంలో జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యుడిగా కూడా ఆయన పనిచేశారు. ఉప్పల్ భరత్‌నగర్‌లో నివాసం ఉంటున్న పరమేశ్వర్‌రెడ్డి పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉప్పల్ నుంచి భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## తిరుమలనగర్ ఫేజ్-1 కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**సరూర్‌నగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని తిరుమలనగర్ ఫేజ్-1 కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ మేరకు అధ్యక్షునిగా అండేకార్ వెంకటేష్, గౌరవ అధ్యక్షులుగా గూడూరు మల్లికార్జున్‌రెడ్డి, పాండు నాయక్, ప్రధాన కార్యదర్శిగా పంజుగుల ప్రభాకర్‌గౌడ్, ఆడిట్ అధ్యక్షునిగా దాచేపల్లి కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా దొంతం వెంకట్‌రెడ్డి, నర్సింహచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వల్లపురెడ్డి, శశికాంత్, కార్యదర్శులుగా సిహెచ్ కుమార్, రవి, పి.యాదగిరి, దస్తగిర్, లీగల్ సెల్ అధ్యక్షునిగా నారాయణ, కార్యవర్గ సభ్యులుగా ఈదయ్య, సంజీవరెడ్డి, సత్యనారాయణలు ఎన్నికయ్యారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**నేరెడ్‌మెట్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి హేమలత పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా శ్రీ సాయినగర్‌లోని కస్తూరిబా మహిళా భవనం వద్ద మహిళా సంఘం సభ్యులతో కలసి బతుకమ్మను ఆడారు. అదే విధంగా వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు మద్దెల వెంకన్నగౌడ్ పేర్కొన్నారు.

## డివిజన్లలో ఘనంగా బతుకమ్మ సంబరాలు


బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్లు అరుణ, శ్వేత తదితరులు

**సైదాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సైదాబాద్, ఐఎస్‌సదన్ డివిజన్లలో బతుకమ్మ సంబరాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సైదాబాద్‌డివిజన్‌లోని పలుకాలనీలలో కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, ఐఎస్ సదన్ డివిజన్‌లోని పలు కాలనీలలో కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డిలు స్థానికులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలామ్ ఆదర్శప్రాయుడు : ఉప్పల


సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** దేశ అంతరిక్ష ప్రయోగాలకు, దేశ రక్షణలకు మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ కృషి చేశారని రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాసగుప్త పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్‌ఆర్‌ఆర్ చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్కేపురం డివిజన్ చిత్రాలేఅవుట్‌లోని మహాత్మగాంధీ లా కళాశాలలో అబ్దుల్ కలామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకలామ్ జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్పల అరుణజ్యోతి, డాక్టర్ నల్లదీగ శ్రీనివాసాచార్యులు, డాక్టర్ డి.చక్రధర్, లావు నరేంద్ర సాయిలకు అబ్దుల్ కలామ్ అవార్డులను అందజేశారు. అనంతరం డాక్టర్ ఎస్.రామచంద్రరావు పలువురికి ఆర్థిక సహాయం చేసి, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ గంగుల గోవర్ధన్‌రెడ్డి, చిత్రలేఅవుట్‌అధ్యక్షులు పెండ్యాల నాగేశ్వరరావు, ఆకుతోట రాములు, మార్గం రాజేష్, కె.మురళీమోహన్‌రాజు, ఎస్.రామచంద్రరావు, గోదా కృష్ణారెడ్డి, అలహరి వెంకటేష్ పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తా : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


విశ్వకర్మల సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**మన్సూరాబాద్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం చింతలకుంట ప్రశవిగార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బీసీ వర్గాల ఆత్మ గౌరవంకోసం తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సమైఖ్య పాలనలో అప్పటి ప్రభుత్వాలు విశ్వబ్రాహ్మణుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. స్వరాష్ట్రం వచ్చాకే వారికి సీఎం కేసీఆర్ 5 ఎకరాల స్థలం కేటాయించడమే కాకుండా భవన నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో విశ్వబ్రాహ్మణుల న్యాయబద్ధమైన కోరికలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీనిచ్చారు. వెనుకబడిన కులాల వారి అభ్యున్నతికోసం రాబోయే రోజుల్లో కేసీఆర్ మంచి పథకాలను తీసుకొస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉప్పల్ అసెంబ్లీ నుంచి టిడిపి పోటీ : కందికంటి

**ఉప్పల్, అక్టోబరు 15 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో టిడిపి పోటీ చేస్తుందని మల్కాజిగిరి టిడిపిపార్లమెంట్ అధ్యక్షుడు కందికంటి అశోక్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్‌లో జరిగిన సమావేశంలో ఆపార్లమెంట్ ఇంచార్జీ కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి ఉప్పల్‌లో పోటీ చేస్తుందని, పోటీ చేసేందుకు సిద్దంగాఉన్న అభ్యర్థులనుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఉప్పల్ నుంచి టిజికె మూర్తి, రాములుయాదవ్, గిరిమహారాజ్ దరఖాస్తులు అందజేసినట్లు తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఉప్పల్ నుంచి పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, భువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కుందారపు కృష్ణాచారి, గడ్డమీది రాములు, రాంబాబు, రాజేష్, దూడల సాంబమూర్తి, నిర్మల, ప్రతిభ, మేరి, సత్తెమ్మ, సావిత్రి, కిష్టయ్యగౌడ్, తిక్క ప్రకాష్, కల్లూరి వేణు, గిరిబాబు, దాన్ బిక్షపతి, శివయ్య, గుడిసెల మల్లేష్, చందర్‌రాయుడు, దేవినేని శ్రీనిఆవస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాంక్ : నల్ల రఘుమారెడ్డి


సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రఘుమారెడ్డి

**సైదాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రకటించడంతో చంపాపేటడివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంపాపేట చౌరస్తాలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ మేనిపెస్టోతో ప్రతిపక్షాల మైండ్ బ్లాంక్ కావడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రజలంతా బిఆర్ఎస్ వెంటే ఉనా న్నరని, మరోసారి ఓట్ల ప్రభంజనం సృష్టిస్తూ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ముడుపు రాజిరెడ్డి, శాగ రోజా రెడ్డి, ఉమామహేశ్వర్, యాదిరెడ్డి, నిశికాంత్, అంజిరెడ్డి, సురేందర్‌రెడ్డి, ప్రభాకర్, మల్లేష్‌గౌడ్, శివ, శ్రీను, గోపాల్ ముదిరాజ్, వసంత, రజని, లక్ష్మి, తలారి సత్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయినగర్‌లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు


ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న సభ్యులు..

**నేరెడ్‌మెట్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్దెల వెంకన్నగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం శ్రీసాయినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అభయాంజనేయస్వామి ఆలయం వద్ద మర్రి రాజశేఖర్‌రెడ్డి ఫౌండేషన్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.పి, షుగర్, థైరాయిడ్ తదితర సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసారు. నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించడమే లక్ష్యంగా మర్రి అరుంధతి ఆసుపత్రి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రంపె చంద్రమౌళి, బుగ్గ ఉపేందర్, గ్యారల రమేష్, వెంకటేష్‌చారి, రొయ్యల క్రిష్ణ, సింగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్‌లోకి చేరికలు.. బిఎల్ఆర్


బిఎల్ఆర్ సమక్షంలో పార్టీలో చేరుతున్న యువకులు

**నాచారం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్ లోకి ఇతర పార్టీల నుంచి చేరుతున్నారని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు టిజేఎస్ కార్యకర్తలు బిఎల్ఆర్ సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపునిస్తామని హామీనిచ్చారు. నియోజక వర్గంలో బిఎల్ఆర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆకర్షితులమై తాము పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. బిఎల్ఆర్ గెలుపుకోసం పని చేస్తామని పేర్కొన్నారు. అదేవిదంగా కార్పోరేటర్ పన్నాల ఆధ్వర్యంలో బిఎల్ఆర్ గెలుపుకోసం డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. టీజేఎస్ నాయకులు వేల్పుల సురేష్‌తో పాటు పలువురు చేరారు.